18 సూర్య
www.suryaa.com
వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
సోమవారం 3 ఫిబ్రవరి 2025
పేజీలు : 10

# అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలి

## రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 02) : రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బుద్వేల్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ వీరభద్ర స్వామి, శ్రీశ్రీశ్రీ ఈదమ్మ తల్లి, శ్రీశ్రీశ్రీ మొహందత మహారాజ్ స్వామి వార్ల నూతన ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పలు కాలనీలలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పర్యటన

## కాలనీ సమస్యలు పరిష్కరించాలంటే కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడే ముఖ్య పాత్ర




బాలాపూర్ మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 02): ఆదివారం 26వ డివిజన్లోని పలు కాలనీలలో మాజీ ప్రజా ప్రతినిధులతో కాలనీల అసోసియేషన్ అధ్యక్షులు కమిటీ సభ్యులు తో కలిసి మాజీ మంత్రి స్థానిక నియోజకవర్గ శాసన సభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి పర్యటించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ 26వ డివిజన్ మాజీ కార్పొరేటర్ రామిడి కవిత రామిరెడ్డి నేతృత్వంలో స్థానిక నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి వివిధ కాలనీలను పర్యటించి అక్కడ ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సబితా రెడ్డి మాట్లాడుతూ... గతంలో స్థానిక కార్పొరేటర్లు ఉండి సమస్యలు అధికారులకు గాని ఎమ్మెల్యే దృష్టికి గాని తీసుకొచ్చేవాళ్లు ఇప్పుడు కాలనీలో ఉన్న అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు ముఖ్య పాత్ర వహించి ఎలాంటి సమస్యలు ఉండగానే స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావాలని ఆమె కోరారు. అదేవిధంగా గతంలో కేసీఆర్ ఇంటింటికి మంచినీళ్లు రావడానికి గ్రామం నుంచి వచ్చిన కాలనీలో స్థిరపడిన సమస్యలు తెలపడంతో ఆ సమస్యలను పరిష్కరించడం సాధ్యమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అధ్యక్షుడు రామిడి రామిరెడ్డి, కాలనీ అసోసియేషన్ కమిటీ సభ్యులు అధ్యక్షులు, కాలనీవాసులు కార్యకర్తలు అభిమానులు మహిళలు యువకులు పాల్గొన్నారు.

# చేదవుతున్న చెరుకు

- అందుబాటులో లేని ఫ్యాక్టరీలు
- దళారులను ఆశ్రయిస్తున్న రైతులు
- మద్దతు ధర పెంచని ప్రభుత్వం
- ఆర్థికంగా నష్టపోతున్న వైనం



పెద్దేముల్ , మేజర్‌న్యూస్( ఫిబ్రవరి02):నమ్ముకున్న రైతుకు తీపి పంచాల్సిన చెరుకు చేదును పంచుతుంది. జిల్లాలో పంటను పండించేందుకు అనువైన నేలలు ఉండటంతో రైతులు చెరుకు పంట సాగుపై ఆసక్తి చూపుతున్నారు. వికారాబాద్ జిల్లాలో చెరుకు ఫ్యాక్టరీలు లేకపోవడంతో దళారులకు వరంగా మారుతుంది. ఇక్కడ పండించిన చెరుకు పంటను రైతులు సంగారెడ్డి ఫ్యాక్టరీ ,కొత్తకోట, కర్ణాటక రాష్ట్ర, యాద్గీర్‌ప్రాంతాలకు రైతులు పంపుతున్నారు. చెరుకు పంట సాగు చేసే సమయంలో మేమున్నామంటు కొన్ని చక్కెర ఫ్యాక్టరీలు ముందుకు వస్తున్నా,పంట కోత సమయంలో మాయమైతున్నారు. పంట కోత సమయంలో కనీసం కూలీలను కూడ అప్పగించడం లేదు. దీంతో చెరుకు రైతులు దళారులను ఆశ్రయించక తప్పడం లేదు. స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి యన్‌టీ రామరావు నుండి వికారాబాద్ ప్రాంతంలో చెరుకు ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని రైతులు ముఖ్య మంత్రులతో పాటు జిల్లా మంత్రులకు విన్నవించిన ఫలితం దక్కడం లేదని రైతులు వాపోతున్నారు. గతంలో కంటే రాను రాను జిల్లాలో కూడ చెరుకు సాగు పెరుగుతుంది. జిల్లాలో చెరుకు సాగుకు అనువైన నేలలు, భూములు, వాతావరణం ఉంది. చెరుకు సాగు రైతులకు ఎంతో భరోసానిస్తుంది. ఒక్క సారి పెట్టుబడి పెడితే సుమారు ముడేళ్ల వరకు సాగుచేయవచ్చు. మిగతా 3లో

# కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ పెట్టుబడిదారుల బడ్జెట్...

- బిజెపి పెట్టుబడుదారుల పార్టీ
- కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రానికి బిజెపి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో గాడిద గుడ్డు ఇచ్చింది పామే న బీమ్ భరత్
- రాష్ట్రం నుండి వసూలు చేసిన టాక్స్ లో రావలసిన వాటా కూడా ఇవ్వలేదు
- తెలంగాణ రాష్ట్రం నుండి 8 మంది బీజేపీ ఎంపీలు ఉండి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న బడ్జెట్లో తెలంగాణకు రూపాయి ఇవ్వలేదు బిజెపి మంత్రులకు సిగ్గుండాలి
- కాంగ్రెస్ పార్టీ జిల్లాఅధికార ప్రతినిధి గౌరీ సతీష్



మొయినాబాద్ మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి.2 ) కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ శనివారం ప్రవేశపెట్టిన 50, 65,345 కోట్ల బడ్జెట్ అంకెల గారడిగా పెట్టుబడిదారుల బడ్జెట్ గా ఉందని కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రానికి గాడిద గుడ్డు కూడా ఇవ్వలేదని చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామేనా భీమ్ భరత్ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి గౌరీ సతీష్ విమర్శించారు శనివారం మొయినాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు తమ్మలి మానేయ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో 8 మంది బిజెపి ఎంపీలు 8 మంది ఎమ్మెల్యేలు ఉన్నా కేంద్ర మంత్రులుగా ఇద్దరు బిజెపి ఉన్నారు అయినా తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో ఒక్క రూపాయి కూడా ఇవ్వకపోవడం సిగ్గుచేటు అన్నారు పార్లమెంటులోఆర్థిక మంత్రిగా ఎనిమిది సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మల సీతారామన్ రెండు తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన మహిళ అయ్యుండి కూడా తెలంగాణ రాష్ట్ర అవసరాలను గుర్తించి బడ్జెట్లో ప్రాధాన్యత ఇవ్వకపోవడం దయనీయమైన చర్య అన్నారు తెలంగాణ రాష్ట్రంపై ఆమెకు ఏమాత్రము కనికరం లేదని ఆమెకు కావలసింది పదవులేనని వారు విమర్శించారు ఆదాయ పన్ను 12 లక్షల వరకు మినహాయింపు అనడం మధ్యతరగతి ప్రజలను వేతన జీతాలను మభ్యపెట్టడానికి అని వారు విమర్శించారు వాస్తవానికి 12 లక్షల ఆదాయ పన్ను ఐదు శాతం వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు వ్యవసాయ రంగం విద్యా వైద్యనికి కేంద్ర బడ్జెట్లో మొండి చేయి సూపిచ్చిందని వారు విమర్శించారు మిగతా 2లో

# చిట్టీ వ్యాపారి మోసం - వ్యక్తి మృతి!

## - అక్రమ చిట్టీలపై ప్రజల్లో ఆగ్రహం




కీసర, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి, 02):అక్రమ చిట్టీల మోసం మరో కుటుంబాన్ని నాశనం చేసింది. కూతురి వివాహం కోసం రూ. 4 లక్షలు చిట్టీల ద్వారా జమ చేసిన జూపల్లి రమేష్, చిట్టీ నిర్వాహకుడు డబ్బు తిరిగి ఇవ్వకపోవడంతో తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. మిగతా 2లో

# కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ పెట్టుబడిదారుల బడ్జెట్....

**మొదటిపేజీ తరువాయి...** గుజరాత్ రాష్ట్రానికి చెందిన పెట్టుబడుదారుల రుణాలను సుమారు 50 వేల కోట్ల రూపాయలు బిజెపి ప్రభుత్వం మాఫీ చేసిందన్నారు దేశంలోని పేద మధ్యతరగతి ప్రజల పొట్ట కొట్టి దారులకు కట్టబెడుతుందని అన్నారు తెలంగాణ రాష్ట్రం నుండి గబ్బర్ సింగ్ ట్యాక్స్ పేరుతో సుమారు 26 వేల కోట్ల రూపాయలు వసూలు చేస్తుంది రాష్ట్ర ప్రభుత్వం అందులో నుండి తెలంగాణ రాష్ట్రానికి రావలసిన 13 వేల కోట్ల రూపాయల నిధులు ఇవ్వకపోవడం సిగ్గుచేటు అన్నారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద మధ్య తరగతి ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను అమలు చేయకూడదని దురుద్దేశంతోనే తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నిధులను కేంద్ర ప్రభుత్వం ఇవ్వలేదన్నారు తెలంగాణ రాష్ట్రం నుండి మంత్రులుగా ఎంపీలుగా ఉన్న బిజెపి ఎమ్మెల్యేలు ఉన్నవారు కేంద్ర బడ్జెట్లో ఒక్క రూపాయి ఇవ్వకపోయినా నోరు ఇవ్వకపోవడం ఏంటన్నారు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వాన్ని విమర్శించడం తప్ప రాష్ట్ర అభివృఎద్ధి వారికి అవసరం లేదని విమర్శించారు దేశంలో బిజెపి ప్రభుత్వం పడిపోకుండా కాపాడుతున్న ఆంధ్ర ప్రదేశ్ బీహార్ రాష్ట్రాలకు భయపడి బిజెపి ప్రభుత్వం బడ్జెట్లో వారికి ప్రాధాన్యత ఇచ్చిందన్నారు ఎన్నికలు జరగనున్న గుజరాత్ ఢిల్లీ రాష్ట్రాల్లో ఎలాగైనా అధికారాన్ని చేపట్టాలని ఉద్దేశంతో ఆ రెండు రాష్ట్రాలకు అధిక నిధులు కేటాయించింది అన్నారు ఇకనైనా తెలంగాణ రాష్ట్రం నుండి ఉన్న ఎనిమిది మంది బిజెపి ఎంపీలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రాష్ట్రానికి రావలసిన నిధులు ఐటిఐ ఆర్ ప్రాజెక్ట్ రాష్ట్రంలో కోచ్ ఫ్యాక్టరీ కావాల్సిన నిధులు తీసుకొచ్చి రాష్ట్ర అభివృఎద్ధిలో భాగస్వాములు కావాలని వారు అన్నారు శనివారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి నయా పైసా ఇవ్వకపోవడం పై నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు నేటి నుండి రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో అంబేద్కర్ విగ్రహాల వద్ద నిరసన తెలుపుతూ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కదలి రావాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల మాజీ జడ్పిటిసి కంచర్ల భాస్కర్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వర్రీ రవీందర్ రెడ్డి మాజీ సర్పంచులు అమర్నాథరెడ్డి కోల్కతా సర్పంచ్ సత్యనారాయణ రాజేందర్ భద్రప్ప వెంకటరెడ్డి సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జైపాల్ రెడ్డి నాగిరెడ్డి గూడా సంజీవరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంతరెడ్డి చిల్కూర్ రాజు బైకని కుమార్ ఫిషర్ మాన్ మండల చైర్మన్ బిక్షపతి నర్సింగ్ సేవల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు పెంట రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# అన్నిరాష్ట్రాల కంటే ముందుగా వర్గీకరణ చేస్తామని మాట తపిపన ముఖ్యమంత్రి

★ఈనెల 7న ఎమ్మార్పీఎస్ సాంస్కృతిక ప్రదర్శనను విజయవంతం చేయాలి

★కడ్తాల్‌లో ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించిన సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనర్సింహ్మారెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 02): దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే ముందుగా ఎస్సీ వర్గీకరణను అమలుచేస్తామని ప్రకటించి నేడు వర్గీకరణ ఊసే ఎత్తకుండ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మౌనం వహిస్తూ ఇచ్చిన మాట తప్పుతున్నాడని కడ్తాల్ మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మీనర్సింహ్మారెడ్డి ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి మాదిగ, మాదిగ ఉప కులాల న్యాయమైన డిమాండ్‌ను అమలుచేయాలని ఆయన పేర్కొన్నారు. మాదిగ రిజర్వేషన్ పోరాటసమితి వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలోఈనెల 7న హైద్రాబాద్‌లో నిర్వహించనున్న లక్షల డప్పులు, వేల గొంతుకల కార్యక్రమంకు సంబంధించి రూపొందించిన ప్రచార వాల్‌పోస్టర్‌లు, కరపత్రాలను ఆదివారం ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా సెక్రెటరీ పూలే కిరణ్, కడ్తాల్ మండల అధ్యక్షుడు అబ్బు రమేష్,, కంబాల శ్రీకాంత్ స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి లక్ష్మీనర్సింహ్మారెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 1 2024న సుప్రీంకోర్టు రాజ్యాంగ విస్తృత ధర్మాసనం ఎస్సీ వర్గీకరణ చేసుకునే సంపూర్ణ అధికారం రాష్ట్రాలకే ఇచ్చినప్పటికిని ఇట్టి విషయంలో అసెంబ్లీ సాక్షిగా ఎస్సీ వర్గీకరణ దేశంలోనే అందరికంటే ముందు అమలు చేస్తామని ప్రకటించిన తెలంగాణ ముఖ్యమంత్రి మౌనం వీడాలని కోరారు. మాదిగలకు ఇచ్చిన హామిపై ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి వుంటే వెంటనే ఎస్సి వర్గీకరణను అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండలాధ్యక్షుడు దోనాదుల మహేష్, ఎమ్మార్పీఎస్ గ్రామ పాధ్యక్షులు గురిగల్ల నరేష్, మాజీ ఎంపిటిసి లక్ష్మయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లాయక్ అలీ, మాజీ ఉపసర్పంచ్ పాండు నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు అశోక్, ముత్తి కృష్ణ, కుమార్, జగన్, మహేష్, అశోక్, వెంకటేశ్ , శ్రీను,కృష్ణ, సురేష్,రమేష్, వేణు,మహేష్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల నిపుణుల సాధికారత బృందం సభ్యులుగా వంశీచంద్‌రెడ్డి

## హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపిన ఏఎంసి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 02): కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల నిపుణుల సాధికారత బృందం సభ్యులుగా సిడబ్లుసి ప్రత్యేక ఆహ్వానితులు, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చల్లా వంశీచంద్‌రెడ్డి నియ మితుల య్యారు. ఈ మేరకు వంశీ చంద్‌రెడ్డితో పాటు మరో 7మందిని కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల నిపుణుల సాధికారత బృందం సభ్యులుగా నియమిస్తూ ఆలిండియా కాంగ్రెస్ కమిటి ప్రధాన కార్యదర్శి కె.సి వేణుగోపాల్ ఉత్తర్వులు వెలువరించారని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల నిపుణుల సాధికారత బృందంలో సిడబ్లుసి ప్రత్యేక ఆహ్వానితులు వంశీచంద్‌రెడ్డికి స్థానం లభించడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేస్తూ క్రమశిక్షణ, పట్టుదలతో పూర్వపు



పంచాయతి సమితి అధ్యక్షులు దివంగత భట్టు రుక్మారెడ్డి అడుగుజాడల్లో ముందుకు సాగుతూ వంశీచంద్‌రెడ్డి అంచెలంచెలుగా జాతీయ కాంగ్రెస్ నేతగా ఎదిగారన్నారు. మచ్చలేని నేతగా గుర్తింపు పొందిన వంశీచంద్‌రెడ్డికి ఆలిండియా కాంగ్రెస్‌కమిటిలో మరిన్ని ఉన్నత పదవులు దక్కాలని ఆయన ఆకాంక్షించారు.

# వంద మందికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ వీఆర్‌వన్ ఫౌండేషన్ చైర్మెన్ వెంకటేశ్వర్ రెడ్డి

మంచాల, మేజర్ న్యూస్ (పిబ్రవరి 02) : మండలంలోని తాళ్లపల్లి గూడ గ్రామంలో వీఆర్‌వన్ ఫౌండేషన్ చైర్మెన్ వెంకటేశ్వర్ రెడ్డి వంద మందికి ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గణతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి, కంటి చూపు మందగించి శుక్లం వచ్చినవారికి తమ ఫౌండేషన్ ద్వారా 100 మందికి ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు డాక్టర్ బిక్షపతి, ఎంఎస్ రెడ్డి, వీఆర్‌వన్ ఫౌండేషన్ ఆర్గనైజర్ అశ్వాల బాల్‌రాజ్, ముత్యాల నరేందర్, గ్రామస్థులు బోయ నరసింహ, ఏర్పుల బుగ్గరాములు, మల్లయ్య, సత్తిరెడ్డి, రాజేందర్ రెడ్డి, మల్లేష్, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.



# చిట్టీ వ్యాపారి మోసం - వ్యక్తి మృతి!



చీటి బాధితుడు జూపల్లి రమేష్



చీటి వ్యాపారి జూపల్లి అశోక్

**మొదటిపేజీ తరువాయి...** బాధను తట్టుకోలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందాడు. గమనించదగిన విషయం ఏమిటంటే, గతంలో ఇదే మోసానికి బలై అతని భార్య జూపల్లి సరిత కూడా మృతి చెందింది.

**అక్రమ చిట్టీలపై ప్రజల్లో ఆగ్రహం**

నిర్దోషులు చనిపోతున్నా, అక్రమ చిట్టీల వ్యాపారం కొనసాగుతుండటం ప్రజల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేపుతోంది. చట్టబద్ధంగా నమోదు కాని చిట్టీల వల్ల ఎన్నో కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతున్నాయి. ఇటువంటి అక్రమ వ్యవస్థలను ప్రభుత్వం తక్షణమే అణచివేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**కేసు నమోదు – దర్యాప్తు ప్రారంభం..!**

మృతుడి కూతురు మహేశ్వరి ఫిర్యాదు మేరకు కీసర పోలీసులు చిట్టీ నిర్వాహకుడు జూపల్లి అశోక్ పై మోసం, నిధుల దుర్వినియోగం, వ్యక్తి మృతికి కారణమైన అభియోగాలతో కేసు నమోదు చేసి, బాధ్యులను కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు కోరుచున్నారు.

**అక్రమ చిట్టీలపై చట్టపరమైన చర్యలు**

భారతదేశంలో "చిట్స్ ఫండ్ యాక్ట్, 1982" ప్రకారం చట్టబద్ధంగా నమోదు కాని చిట్టీలు నిర్వహించడం నేరం.

- అక్రమ చిట్టీలు నడిపితే 2 సంవత్సరాల జైలు శిక్ష లేదా రూ.5,000 జరిమానా విధించవచ్చు.
- డబ్బు తీసుకుని తిరిగి చెల్లించకపోతే ఐపీసీ 420 సెక్షన్ కింద మోసపూరిత కేసు నమోదు అవుతుంది.
- పోంజీ స్కీమ్‌లు, అనధికారిక చిట్టీలపై సెబీ,ఆర్బీఐ ప్రత్యేక నిఘా ఉంచాయి.

**ప్రజలు జాగ్రత్తగా ఉండాలి!**

- చట్టబద్ధంగా నమోదు అయిన చిట్టీలను మాత్రమే ఎంచుకోవాలి.
- అధికారుల అనుమతి లేకుండా నడుస్తున్న చిట్టీలకు డబ్బు పెట్టకూడదు.
- ఎక్కువ లాభాలను హామీ ఇచ్చే చిట్టీలను నమ్మొద్దు.

**బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి**

గ్రామస్థులు రమేష్ కుటుంబానికి న్యాయం చేయాలని, వారికి రావాల్సిన మొత్తం ఇప్పించాలని, అలాగే ఇలాంటి అక్రమ చిట్టీల దందాలను సమూలంగా అణచివేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

**పోలీసుల హామీ**

కీసర సర్కిల్ ఇన్స్పెక్టర్ కస్పరాజు శ్రీనివాస్ స్పందిస్తూ, "కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నాం. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు.

# కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం : రావుల జంగయ్య



మంచాల్,మేజర్ న్యూస్, ( ఫిబ్రవరి 02) : కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేశారని సిపిఎం పార్టీ మంచాల్ మండల కార్యదర్శి రావుల జంగయ్య అన్నారు.ఆదివారం మంచాల మండల కేంద్రం లో మంచాల గ్రామ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రావుల జంగయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రం నుంచి ఇద్దరు మంత్రులు, ఎనిమిది మంది ఎంపీలు ఉన్న రాష్ట్రానికి బడ్జెట్ కేటాయింపులో అన్యాయం జరిగిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నికలలో ఎన్నో హామీలు ఇచ్చి తెలంగాణ రాష్ట్రం కు బడ్జెట్ ఇవ్వకపోవడం దురదృా ఎష్టకరమని, అందుకు కేంద్ర ప్రభుత్వానికి నిరసనగా దిష్టి బొమ్మ దగ్ధం చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మంచాల్ గ్రామ శాఖ కార్యదర్శి గడ్డ యాదగిరి, బాలరాజ్, సంజీవ, సిహెచ్ యాదగిరి, దర్శన్, వెంకన్న, నీల యాదయ్య, రవి, శేషగిరి, వుల్లయ్య, వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# దత్తత పేరుతో దగా చేసి కొడంగల్‌కు వచ్చి ఏం చేస్తావు..?


- ఐదేళ్లు దత్తత తీసుకొని కొడంగల్‌కు ఏం చేశావు
- దాస్యనాయక్ తండాలో కేటీఆర్ వ్యాఖ్యలకు కాంగ్రెస్ నేతల కౌంటర్


విలేకరులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

బొంరాస్‌పేట్, ఫిబ్రవరి 2 (మేజర్‌న్యూస్): మీ పాలనలో కొడంగల్‌ను దత్తత తీసుకొని కొడంగల్‌కు ఏం చేశావని కేటీఆర్‌ను ఉద్దేశించి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జయక్రిష్ణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిములుగౌడ్ అన్నారు. శనివారం పరిగి నియోజకవర్గ పరిధిలోని కులకచర్ల మండలం దాస్యనాయక్ తండాలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు ఆదివారం బొంరాస్‌పేట్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి చొరవతో కొడంగల్ ప్రాంతం అభివృద్ధి చెందుతుంటే ఓర్వలేక ఆరోపణలు, విమర్శలు చేయడం మానుకోవాలన్నారు. లగచర్ల ఘటనలో ప్రజలను, రైతులను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నించినా కేటీఆర్ మళ్లీ కొడంగల్‌కు ఏ ముఖం పెట్టుకొని వస్తావని ప్రశ్నించారు. అన్నీ రంగాల్లో వెనకబడిన కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా ఇప్పటికే మెడికల్, వెటర్నరీ, నర్సింగ్, ఇంజనీరింగ్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ఇండస్ట్రీయల్‌కారిడార్ మంజూర్ చేయడం జరిగిందన్నారు. బీఆర్‌ఎస్‌ను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని, ప్రజలను రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవాలని చూస్తే ఈ ప్రాంత ప్రజలు ఊరుకోరు అన్నారు. ఐదేళ్లు కొడంగల్‌ను దత్తత తీసుకొని ఎలాంటి అభివృద్ధి చేశావో ప్రజలకు చెప్పి కొడంగల్‌కు రావాలన్నారు. సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాంచంద్రారెడ్డి, నర్సిములునాయుడు, మల్లికార్జున్, నర్సిములుయాదవ్, హన్మయ్య పాల్గొన్నారు.

# వృత్తి నైపుణ్య శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

- జిల్లా యువజన క్రీడల అధికారి గోపాల్ రావు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 02)ః జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో చేరికకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా అధికారి గోపాల్ రావు తెలిపారు. ఆసక్తి గల నిరుద్యోగులు కంప్యూటర్ ట్రేడ్‌లో మూడు నెలల శిక్షణ పొందేందుకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మరిన్ని వివరాల కోసం జిల్లా కలెక్టరేట్‌లోని యువజన, క్రీడల అధికారి కార్యాలయం (ఎస్–8)లో సంప్రదించవచ్చు లేదా ఫోన్ నెంబర్లు: 7989405049, 7660919518 ను సంప్రదించవచ్చని సూచించారు.

# చేదవుతున్న చెరుకు

- అందుబాటులో లేని ఫ్యాక్టరీలు
- దళారులను ఆశ్రయిస్తున్న రైతులు
- మద్దతు ధర పెంచని ప్రభుత్వం
- ఆర్థికంగా నష్టపోతున్న వైనం


చెరుకు కోతలు చేస్తున్న కులీలు.

మొదటిపేజీ తరువాయి...

★ రూ. కోట్లల్లో లావదేవీలు...

ఏటా చెరుకు రైతుల వ్యాపారం రుపాయలు కోట్లలో కొనసాగుతుంది.పెద్దేముల్ మండలంలోని తట్టెపల్లి, అడ్కిచెర్ల, పాషాపూర్, జైరాంతండా, ఊరేంటితండా, బుద్దారం, పెద్దేముల్, తింసాన్‌పల్లి,జనగాం, మారేపల్లి, ఇందూరుతో పాటు పలు గ్రామాలల్లో సుమారు 2వేల ఎకరాలకు పైగ చెరుకు పంటను సాగుచేస్తున్నాట్లు సమాచారం.మార్కెట్లో చెరుకు టన్నుకు రూ.3750 చెల్లించగ అందుల్లో ట్రాన్స్‌ఫోర్ట్, లేబర్ చార్జీలు పోను రూ.2465 రైతుల ఖాతాల్లో జమ కావాలి.కాని సమయానికి కోతలు కాక, కూలీలు దొరకక రైతులు దళారులను ఆశ్రయిస్తే ఖర్చులు పోను రూ.1800 నుండి రూ.2000వేలు దక్కు తుందని రైతులు వాపోతున్నారు. మరి కొంత మంది దళారులు కొతలు జరిగిన 45 రోజులకు డబ్బులు ఇస్తామంటు రైతులను తమ ఇండ్ల చుట్టు తిప్పుకుంటున్నారన్న ఆరోపనలు కూడ వస్తున్నాయి.

★ రూ.4000 లకు ధర పెంచాలి ...

ఏడాది పాటు కష్ట పడితే పంట చేతికి వస్తుంది. ఎకరా పోలంలో చెరుకు పంట సాగు చేయాలన్న సుమారు రూ.40వేల నుండి రూ.45వేల ఖర్చు అవుతుంది.ఓ సారి పంట పెడుతే , మూడు సార్లు కోతకు వస్తుంది.అందుకు రైతులు చెరుకు పంటపై ఆసక్తి చూపుతారు.ఎకరాకు 40టన్నుల వరకు దిగుబడి వస్తే చేసిన కష్టంకు లాభం ఉంటుంది. దిగుబడి తగ్గితే పెట్టుబడులు వచ్చె నమ్మకం లేదు.ఓ సారి కలుపు తీసి, రెండు సార్లు గడ్డి మందును పిచికారి చేస్తే పంట చేతికి వస్తుందని రైతులు చెరుకు సాగుపై ఆసక్తి చూపుతున్నామని అంటున్నారు.

★ ఏడాది పాటు చేసిన కష్టం దళారుల పాలు...

చెరుకు ఫ్యాక్టరీలు జిల్లాలో అందుబాటుల్లో లేక రైతులు ఏడాది పాటు చేసిన కష్టం దళారుల పాలవుతుంది.గతంలో చెరకు ఫ్యాక్టరీల యజమానులు చెరుకు కోతల సమయంలో యంత్రాలతో పాటు కూలీలను పంపించేది.సుమారు ఆరు సంవత్సరాల నుండి ఫ్యాక్టరీల యజమానులు కూలీలను తొలగించి దళారుల ద్వార చెరుకు ఖరీదు చేయడంతో కూలీలు రైతులు చెప్పిందే వేదం అంటు చెరుకు కోతల సమయంలో దళారులు రైతులను నానా ఇబ్బందులు పెడుతున్నారు.రూ.5 వేల నుండి రూ.10 వేల వరకు కత్తి కట్నం తీసుకోని చెరుకు పంటను కోత చేస్తున్నారు. ఇదే మని అడగితే కూలీలు రారని దళారులు దబాయిస్తున్నారు.అందుకు ప్రభుత్వం జిల్లాలో చెరుకు ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత రైతులు సుమారు 30 ఏళ్లకు పైగ నుండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వేడుకుంటున్నారు.

## చెరుకు ఫ్యాక్టరీలను ఏర్పాటు చేయాలి
: రాంచెంద్రయ్య రైతు, బండమీదిపల్లి


M.Ramchanraiah

తెలంగాణ రాష్ట్ర ఏర్పడితే చెరుకు రైతుల కళలు నెరవేరుతాయను నుకున్నాము. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి పది ఏళ్లు దాటిన ఇంత వరకు చెరుకు ఫ్యాక్టరీల అలుకు, పలుకు లేదు.కనీసం కాంగ్రెస్ ప్రభుత్వంలో నైన చెరుకు ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలి.దళారుల వ్యవస్థను తొలగించి , రైతులు నేరుగ పంటలను విక్రయాలు జరిగేల కృషి చేయాలి. అప్పుడే పంట పండించిన రైతుకు దైర్యం వస్తుంది.

## సబ్సిడీపై ఎరువులు అందచేయాలి
: వెంకటరెడ్డి రైతు, అడ్కిచెర్ల



పంటలు పండించిన రైతులకు ప్రభుత్వం సబ్సిడీపై ఎరువులు అందచేయాలి. గతంలో చెరుకు ఫ్యాక్టరీల యాజమాన్యం చెరుకు విత్తనంతో పాటు ఎరువులు కూడ సబ్సిడీపై అందచేసేది. గత నాలుగు ఏళ్ల నుండి సబ్సిడీలు తొలగించడంతో నానా ఇబ్బందులు పడుతున్నారు.దానికి తోడు ఎరువుల ధరలు కూడ ఏటా పెరుగుతున్నాయి. కాని రైతులు పండించిన పంటలకు మాత్రం మద్దతు ధర దక్కడం లేదు.ఇప్పటికై కేంద్ర ప్రభుత్వం స్పందించాలి.


ఫ్యాక్టరీలకు తరలించేందుకు సిద్దంగా ఉంచిన చెరుకు.

# లక్ష డప్పులు, వేయి గొంతులు జయప్రదం చేయాలి

## ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు ఎస్.సోమశేఖర్



కొడంగల్, ఫిబ్రవరి 2 (మేజర్ న్యూస్): ఈ నెల 7న హైదరాబాద్‌లో జరిగే లక్ష డప్పులు, వేయి గొంతుకల సభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు ఎస్.సోమ శేఖర్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మాదిగల బలప్రదర్శన కోసం ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందక్రిష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించే సభకు కొడంగల్ నియోజకవర్గం నుంచి మాదిగ లు, మాదిగ ఉపకులాలు, డప్పు కళాకారులు, రచయితలు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఈ సందర్భంగా ఎన్.దస్తప్ప, దాము, అశోక్ ఉన్నారు.

# మేడ్చల్ రూరల్ బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా బుద్ధి శ్రీనివాస్

- కేంద్ర ఫిలిం బోర్డు సభ్యత్వంతో పాటు పార్టీ నూతన బాధ్యత
- విశ్వాసం, కృషికి గౌరవంగా బీజేపీ కీలక నియామకం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 02)ః సెంట్రల్ ఫిలిం బోర్డు అడ్వయిజరీ ఫ్యానెల్ సభ్యునిగా గత ఏడాది క్రితం ఎంపికైన బుద్ధి శ్రీనివాస్, తాజాగా మేడ్చల్ రూరల్ బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా నియమితులయ్యారు. పార్టీ నూతన నాయకత్వ నిర్మాణంలో భాగంగా, ఆయన అనుభవాన్ని, సేవలను గుర్తించి ఈ పదవి అప్పగించినట్లు బీజేపీ రాష్ట్ర అధిష్ఠానం ప్రకటించింది.

**రెండు దశాబ్దాల రాజకీయ ప్రస్థానం**

గత మూడున్నర దశాబ్దాలుగా బీజేపీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ, జగ్గంగూడ ఉప సర్పంచ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా బాధ్యతలు నిర్వహించిన బుద్ధి శ్రీనివాస్, పార్టీకి నిరంతర సేవలందిస్తూ తన స్థాయిని స్థిరపరచు కున్నారు. ఇప్పుడు కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో కీలక పదవులు నిర్వహించే అవకాశం లభించింది.

**నూతన బాధ్యతలపై స్పందన**

ఈ సందర్భంగా బుద్ధి శ్రీనివాస్ పార్టీ అధిష్ఠానానికి, రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. బీజేపీ కార్యకర్తలు, నాయకులు ఈ నియామకాన్ని హర్షిస్తూ, మేడ్చల్ రూరల్ జిల్లాలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**CHANGE OF NAME**

KOMIRISHETTY RAJU, S/O KOMIRISHETTY baliah H.No.2-91, Edulabad Village, Ghatkesar Municipality /Mandal, Medchal-Malkajgiri District, That actual my name is KOMIRISHETTY RAJU in all documents. So, my name is erroneously/wrongly enrolled on my Indian PASSPORT (No. H3210556) KOMMUSHETTY RAJU instead of KOMIRISHETTY RAJU which is true and correct as per proof of my Aadhar Card, Cell : 919985734302

## ప్రజా, కార్మిక వ్యతిరేక బడ్జెట్‌ను నిరసిస్తూ బడ్జెట్ ప్రతులు దగ్ధం చేసిన సిపిఎం పార్టీ నాయకులు




తుర్కయంజాల్, మేజర్ న్యూస్,(ఫిబ్రవరి 02) : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ పూర్తిగా సంపన్న వర్గాలు, కార్పొరేట్లు, పెట్టుబడుదారులు, బిజెపి పాలిత రాష్ట్రాలకు మాత్రమే ఉపయోగపడుతుందని సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు, తుర్కయంజాల్ మున్సిపల్ కార్యదర్శి డి.కిషన్ అన్నారు. ఆదివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తుర్కయంజాల్ అంబేద్కర్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రతులను దగ్ధం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ఈ ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ లో పూర్తిగా ప్రైవేటీకరణకు అనుకూలంగా ఉండటమే గాక కార్పొరేట్లు సంపన్న వర్గాలు పెట్టుబడిదారీ వర్గాలకు మేలు చేసే రకంగా ఉందన్నారు. దేశంలో అత్యధిక జనాభాగా ఉంటూ ఉత్పత్తిలో, దేశ అభివృద్ధిలో కీలకమైన పాత్ర పోషిస్తున్న కార్మిక వర్గానికి, వ్యవసాయ కూలీలు, రైతులకు తీవ్రమైన నష్టం జరిగిందని అన్నారు. ముఖ్యంగా విద్యా, వైద్య రంగాలను పూర్తిగా నిర్లక్ష్యం చేయడమే గాక నిరుద్యోగ యువత పట్ల మొండి చేయి చూపారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అత్యధికంగా ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడిచారని, కార్మికుల సంక్షేమానికి మొండి చెయ్యి చూపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ స్థూల జాతీయోత్పత్తిలో అభివృద్ధి రావాలంటే కార్మికులు కష్టజీవుల వేతనాలు పెరగాలని అప్పుడు మాత్రమే ప్రజల దగ్గర కొనుగోలు శక్తి పెరిగి దేశ జీడీపీలో మార్పు వస్తుందని అన్నారు. బిజెపి పరిపాలిస్తున్న రాష్ట్రాలకు పెద్దపీట వేసి బిజెపీయేతర రాష్ట్రాలకు సరైన బడ్జెట్ కేటాయించక చిన్న చూపు చూశారని అన్నారు. తెలంగాణ కేరళ లాంటి రాష్ట్రాలకు తీవ్రమైన అన్యాయం చేశారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ తుర్కయంజాల్ మున్సిపల్ కమిటీ సభ్యులు ఎం.సత్యనారాయణ, జె.ఆశీర్వాదం, కె.శారద, పార్టీ నాయకులు బి.శంకరయ్య, పి.శ్రీనివాసులు, ఐ.కృష్ణ, మద్దెల యాదయ్య, మాధవరెడ్డి, కృా ఎష్ణ కుమార్, పగిల్ల మధు, ఎండి.జాఫర్, సిఐటియు నాయకులు శేఖర్ రెడ్డి, గుండా బాలరాజ్, బీరప్ప, మధుకర్ రెడ్డి, యాదగిరి, యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రంగాలలో రాణించగల సత్తా విశ్వబ్రాహ్మణులకు ఉంది

### భారతీయ జనతా పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్






బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 02):అన్ని రంగాలలో రాణించగల సత్తా విశ్వబ్రాహ్మణులకు ఉందని భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ గ్రామ తోట జంగారెడ్డి గార్డెన్లో విశ్వబ్రాహ్మణ అసోసియేషన్ వారి ఆరో వార్షికోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరబ్రహ్మేంద్రస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులందరూ కలిసి శ్రీరాములునే ఘనంగా సత్కరించారు. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ... అన్ని రంగాలలో రాణించగల సత్తా విశ్వబ్రాహ్మణులకు ఉందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ప్రొఫెసర్ జయశంకర్ సేవలను తెలంగాణ కోసం ఆత్మబలిదానం చేసుకున్న శ్రీకాంత్ ఆచారిని తెలంగాణ సమాజం ఎన్నటికీ మరువదని గుర్తు చేశారు. వీరబ్రహ్మేంద్రస్వామి హిందూ ధర్మ రక్షకుడు అని సకల జనుల హితం కోరిన గొప్ప సంఘసంస్కర్త అని ఈ సందర్భంగా వారి స్మరించుకుంటూ మనమందరం సమ సమాజం బాటన నడవాలని కోరారు. ప్రియతమ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ విశ్వకర్మ యోజన ద్వారా కులవృత్తుల ప్రోత్సాహకాల అందించాలని గుర్తు చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ బీఎంసీ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొని ఆమె మాట్లాడారు... వీరబ్రహ్మేంద్రస్వామి కాలజ్ఞానాన్ని చెప్పినది చెప్పినట్లుగా జరుగుతున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ కార్పొరేషన్ సెక్టర్ 1 అధ్యక్షులు రాల్ల గూడెం రామకృష్ణారెడ్డి, మాజీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, మాజీ కార్పొరేటర్లు తోట శ్రీధర్ రెడ్డి, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, ఇంద్రసేన, సహకార బ్యాంకు డైరెక్టర్ పెత్తుల పుల్లారెడ్డి, పార్టీలకతీతంగా నేతలు, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సెక్టర్ 1 అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, బిజెపి సీనియర్ నాయకులు రవికాంత్ గౌడ్, నర్సింగ్ యాదవ్, వెంకటేష్ యాదవ్, శ్రీశైలం యాదవ్, బీజేవైఎం నాయకులు పవన్ విశ్వబ్రాహ్మణ అసోసియేషన్ వ్యవస్థాపకులు, రంగాచారి సహాయ వ్యవస్థాపకులు రాజు చారి, అధ్యక్షులు సాయి ప్రశాంత్ చారి, ఉపాధ్యక్షులు నరేష్ చారి, సంయుక్త కార్యదర్శి సురేష్ చారి, శ్రీనివాసచారి, ఝఇట్ఛబబతినీని వెంకటాచారి, కార్యవర్గ కార్యదర్శి బ్రహ్మచారి, విశ్వబ్రాహ్మణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మాడ్గుల, కడ్తాల్ మండలాలకు 360 కాటమయ్య రక్షా కిట్ల మంజూరు

- మొదటి విడతలో కడ్తాల్‌కు 75, రెండో విడతలో మాడ్గులకు 280 కిట్ల మంజూరు
- కడ్తాల్, మాడ్గుల మండలాల్లో ఇప్పటికే 272 కిట్లు పంపిణీ చేశాము
- నేడు మాడ్గులలో మిగిలిన గీతాకార్మికులకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేతులమీదుగా కాటమయ్య కిట్ల పంపిణీ : ఆమనగల్లు ఎక్సైజ్ సి.ఐ బద్యానాథ్ చౌహాన్




మాడ్గుల/కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 02): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని మాడ్గుల, కడ్తాల్ మండలాల పరిధిలో టిఎఫ్‌టి లైసెన్స్ కలిగివుండి కల్లుగీతా సొసైటీలలో సభ్యులుగా వున్న గీతాకార్మికులకు 360 కాటమయ్య రక్షా కిట్లు మంజూరుచేసినట్లు ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బద్యానాథ్ చౌహాన్ తెలిపారు. మొదటి విడతగా కడ్తాల్ మండలానికి 75 కిట్లు మంజూరు కాగా కడ్తాల్ తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిల చేతులమీదుగా గీతాకార్మికులకు కిట్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా రెండో విడతలో 280 కిట్లు మంజూరు కాగా గతనెల 27న కడ్తాల్ మండలంలో 57మందికి ఇందులో ముద్విన్‌కు చెందిన 47మందికి, మత్రిపల్లికి చెందిన 10మందికి కిట్లు అందజేయడం జరిగిందని ఆయన వివరించారు. అదేవిధంగా జనవరి 28న మాడ్గుల మండలంలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమం సందర్భంగా మాడ్గులకు చెందిన 26మందికి, బ్రాహ్మణపల్లికి చెందిన 19మందికి, కలకొండకు 18, చంద్రాయన్‌పల్లికి 13, అవురుపల్లికి చెందిన ఆరుమందికి , దొడ్లపహాడ్‌కు చెందిన ముగ్గురికి, నల్లవారిపల్లికి చెందిన 38మందికి మొత్తంగా 123 కిట్లను పంపిణీ చేసినట్లు వివరించారు. అదేవిధంగా గత నెల 29న నిర్వహించిన కార్యక్రమంలో ఇర్విన్‌కు చెందిన 36మందికి, బ్రాహ్మణపల్లికి 04, నర్సాయపల్లికి చెందిన 05 మందికి మొత్తంగా 45మందికి కిట్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా జనవరి 30న నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో నాగిల్లకు చెందిన 47మందికి కలిపి మాడ్గుల మండలంలో మొత్తంగా 215 మంది గీతాకార్మికులకు కాటమయ్య రక్షా కిట్లు పంపిణీ చేయడం జరిగిందని, కడ్తాల్, మాడ్గుల మండలాల్లో మొదటి, రెండో విడతల్లో 272 కిట్లు పంపిణీ చేసినట్లు సి.ఐ బద్యానాథ్ చౌహాన్ తెలిపారు. ఇంకను మిగిలిన అర్హులైన గీతాకార్మికులకు ఈనెల 3న మాడ్గుల మండల కేంద్రంలో నిర్వహించే కార్యక్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేతులమీదుగా కాటమయ్య రక్షా కిట్లు పంపిణీ చేయనున్నట్లు ఎక్సైజ్ సి.ఐ వెల్లడించారు.

## నందిగామలో ముగిసిన ఎన్‌పిఎల్ -8 టోర్నమెంట్







నందిగామ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 02): నందిగామ మాజీ ఎంపిటిసి సభ్యులు కొమ్ము కృష్ణ ఆర్థిక సహకారంతో గత 15రోజులుగా నిర్వహించిన ఎన్‌పిఎల్-8 క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. స్థానిక విక్టరీ ప్లే గ్రౌండ్‌లో ముంబై ఇండియన్స్- రాయల్ చాలెంజ్ బెంగళూరు క్రికెట్ జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ హోరాహోరీగా సాగింది. ఈ సందర్భంగా జట్టు ప్రథమస్థానంలో నిలిచి 30 వేల రూపాయల ప్రైజ్ మనీని దక్కించుకున్నది. అదేవిధంగా ద్వితీయస్థానంలో నిలిచిన బెంగళూరు జట్టు షీల్డ్‌తో పాటు 20 వేల రూపాయల ప్రైజ్ మనీ కైవసం చేసుకున్నది. ముగింపు కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహణ కర్త, మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ,, మాజీ ఎంపిటిసి చంద్రపాల్ రెడ్డి లు పాల్గొని మాట్లాడుతూ నందిగామ మండల కేంద్రంలో క్రీడా మైదానం కొరకు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకెళ్లి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, క్రీడాకారులు చింహోటి కృష్ణ గౌడ్, బొమ్మగల నర్సింహులు, ఏకుల అంజయ్య, కేశమోని అంజయ్య, శివగల్ల సుమన్, జాంగారి రాములు, గంగిశెట్టి శ్రీశైలం, అంజి యాదవ్, మైపాల్ రెడ్డి, ధార శీను, మనోజ్ రెడ్డి, రాకేష్ రెడ్డి, కరీంచిచ్చా, దార లింగం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివ పార్వతుల కళ్యాణం



కందుకూరు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 02:)కందుకూరు మండల దెబ్బడగూడలోఘనంగా శివ పార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. శ్రీ శివ రామాంజనేయ దేవాలయం అష్టమ వార్షికోత్సవంలో బాగంగా ఉదయం రుద్రాభిషేకం హోమంలో కలశాభిషేకాలు సాయంత్రం గంటలకు శివ పార్వతుల కళ్యాణం నిర్వహించారు. కల్యాణంలో ఎల్మటి లక్ష్మి దేవేందర్ రెడ్డి, ఏనుగు లక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి దంపతులు జరిపించారు. అన్నప్రసాద వితరణ దేవాలయ కమిటీ ఏనుగు జంగారెడ్డి చేపట్టారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ



మంచాల, మేజర్ న్యూస్ (పిబ్రవరి 02) : మండలంలోని ఆరుట్ల గ్రామంలో శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను ఆదివారం ఆలయ కమిటీ సభ్యులతో కలిసి గ్రామస్థులు ఆవిష్కరించారు. ఈ నెల 9వ తేది నుండి 14వ తేది వరకు జరిగే బ్రహ్మోత్సవాలలో భక్తులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొని బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి చీరాల రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, మాజీ డైరెక్టర్ ఎండీ జానీ పాష, గ్రామస్థులు చంద్రయ్య, కావలి బుగ్గరాములు, నూకం రాజు, ఎండీ సలాం, కంబాలపల్లి భాస్కర్, బుగ్గరాములు, మార సురేష్, పున్నం రాము, ఆలయ పూజారులు తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం

## ● మేడ్చల్ ఎఎంసి చైర్మన్ నర్సింహులు యాదవ్



శామీర్ పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 02): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్వచనీయంగా, ఎన్నికలు జరిగే రాష్ట్రాలకు మాత్రమే ప్రాధాన్యతనిస్తూ, ఎన్డీఏ భాగస్వామ్య రాష్ట్రాలకు నిధుల కేటాయింపులు జరగడాన్ని ఆయన తప్పుబట్టారు. తెలంగాణ రాష్ట్రం కేంద్ర జీడీపీలో 5శాతం వాటా కలిగి ఉన్నప్పటికీ, బడ్జెట్‌లో ప్రాధాన్యం ఇవ్వకపోవడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు.

**నర్సింలు యాదవ్ విమర్శలు:**

తెలంగాణ ప్రజల నుండి పన్నుల రూపంలో రూ. 26 వేల కోట్లు కేంద్రానికి వెళ్లినా, నిధుల కేటాయింపుల్లో చిన్నచూపు చూడడం అన్యాయమని అన్నారు. రాష్ట్రానికి చెందిన 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నా, అందులో ఇద్దరు కేంద్ర మంత్రులుగా ఉన్నా, తెలంగాణకు తగిన నిధులు కేటాయించకపోవడం గర్హనీయమన్నారు. రాజకీయ కారణాలతో కేంద్రం తెలంగాణను విస్మరించిందని, మోదీ సర్కార్ రాష్ట్ర ప్రజలకు ద్రోహం చేసిందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చిన విజ్ఞప్తులను పట్టించుకోకుండా, కేంద్రం అన్యాయంగా వ్యవహరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రమంత్రి స్పందించాలని డిమాండ్‌తెలంగాణకు రావాల్సిన నిధులు వెంటనే కేటాయించాలని డిమాండ్ చేస్తూ, కేంద్ర మంత్రులు దీనిపై స్పష్టత ఇవ్వాలని ఎఎంసి చైర్మన్ నర్సింలు యాదవ్ కోరారు.

# రాజీపడితే బ్రతకలేము... ఏదైన సరే పోరాడి సాధించుకోవాలి


## ● దివ్యానగర్ ప్లాట్స్ అండ్ హౌస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు నల్ల మల్లారెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 02):

రాజీ పడితే బ్రతకలేమని, పోరాడి సాధించుకోవాలని దివ్యానగర్ ప్లాట్స్ అండ్ హౌస్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు నల్ల మల్లారెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ కాచవాని సింగారం పరిధి దివ్యానగర్ కమ్యూనిటీ భవనం అవరణలో అసోసియేషన్ అధ్యక్షుడు సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మల్లారెడ్డి పాల్గొని మాట్లాడుతూ తమ రక్షణ కోసం ఏర్పాటు చేసుకున్న ప్రహరి గోడల వలన ఎవరికి వచ్చే నష్టం లేనప్పటికి హైడ్రా అధికారులు ఏకపక్షంగా కొంత మంది పిర్యాదును పరిగణలోకి తీసుకొని కోర్టు ఆదేశాలను సహితం లేక్క చేయకుండా హైడ్రా అధికారులు కూల్చి వేయడం పై మండిపడ్డారు. అసోసియేషన్ సభ్యులు ఐక్యతతో సమస్యలపై పోరాడాలని, తన సహకారం ఎప్పుడు ఉంటుందని తెలిపారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్షుడు సంపత్ రెడ్డి మాట్లాడుతూ దివ్యానగర్ ఫెజ్ 6 సంబంధం లేకున్నా హైడ్రా అధికారులు గేట్లు కూల్చివేశారని, హైడ్రా అధికారులు ఏకపక్షంగా వ్యవహరించారని అన్నారు. రక్షణ కోసం ఏర్పాటు చేసుకున్న గోడలు కూల్చడంతో ఫారెస్ట్ నుండి ఏలాంటి జంతువులు వస్తాయోనని, దొంగల భయంతో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని, కొంత మంది పిర్యాదును పరిగణలోకి తీసుకోని ఇలాంటి చర్యలు దిగడం బాధ్యత గల అధికారులకు తగదని అన్నారు. అసోసియేషన్ సభ్యులు పెద్ద ఎత్తున్న హైడ్రా కార్యలయానికి వెళ్ళి మన అభ్యర్ధనలను వినిపించాల్సిన అవసరం ఎంతైన ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యవర్గం సభ్యులు, ప్లాట్స్ అండ్ హౌస్ ఓనర్స్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నల్ల మల్లారెడ్డి.




సమావేశంలో మాట్లాడుతున్న సంపత్ రెడ్డి.

# న్యాయం మనవైపే ఉంది ఏకశీల నగర్

## ● ప్లాట్ల ఓనర్స్ ఐక్యతతో న్యాయ పోరాటం సాగించాలి


ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 02): న్యాయం మనవైపే ఉంది కావున ఏకశీల నగర్ ప్లాట్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అధైర్యపడకుండా ఐక్యతతో న్యాయ పోరాటం సాగించాలని హైకోర్టు న్యాయవాది జుబేర్ అక్రమ్ అన్నారు. పోచారం మున్సిపాలిటీ కొర్రెముల పరిధి ఏకశీల నగర్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ కార్యలయం వద్ద ఆదివారం ప్లాట్స్ ఓనర్స్‌తో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్లాట్ ఓనర్స్ అధైర్యపడకుండా నిరంతరాయంగా న్యాయ పోరాటం సాగిస్తుండాలని సూచించారు. న్యాయ స్థానంలో అన్ని అవకాశాలు మనకే ఉన్నాయని, మనలో ఐక్యతను చెడగొట్టి లబ్దిపొందడానికి కొంత మంది వ్యక్తులు కుట్రలు చేస్తున్నారని, అలాంటి వాటికి లొంగకుండా న్యాయ పోరాటం కొనసాగించాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ ఉన్న వారు ఇంటి నిర్మాణానికి మున్సిపాలిటీ లో అనుమతులు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు మాణిక్యాల్ రావు, ఉపాధ్యక్షుడు శివారెడ్డి, అసోసియేషన్ సభ్యులు విజయ సేనారెడ్డి, ముత్తారెడ్డి, శ్రీనివాస్, అమీర్ అక్రం, బాలరాజు, ప్లాట్ ఓనర్స్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జుబేర్ అక్రమ్.

# సూర్య యూత్ ఆధ్వర్యంలో పోచారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్, వైస్ చైర్మన్‌లకు ఘన సన్మానం

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 02): పోచారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కౌన్సిలర్ నల్లవెల్లి లక్ష్మీశేఖర్ ముదిరాజ్‌కు ఐదేళ్ళ పదవి కాలం ముగియడంతో ఆదివారం అన్నోజిగూడ యాదాద్రీ పార్కు వద్ద సూర్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువాలతో సత్కిరించి పూలబోకే అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఘట్‌కేసర్ రైతు సహకార సంఘం మాజీ డైరెక్టర్ బోయపల్లి సత్తిరెడ్డి, నాయకులు యంజల భాస్కర్ గౌడ్, కె.ఎం.రెడ్డి, జితేందర్ నాయక్, బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, ఆకిటి బాల్‌రెడ్డి, శివాజీ ముదిరాజ్, రాంరెడ్డి, జవాజీ అశోక్, ఉసికె రాఘవేందర్ రెడ్డి, అర్జున్ రెడ్డి, రమేష్, తిరుమల్ రెడ్డి, ఏ.కృష్ణ, కే.శ్రీనివాస్, లోకేష్ రెడ్డి, అల్వాల సంతోష్, చిరంజీవి, బాలరాజ్, రఘురాం రెడ్డి, నల్లవెల్లి మురళి ముదిరాజ్, శ్రీధర్ గౌడ్, శ్రీకాంత్, విక్రమ్ గౌడ్, హరీష్, వినయ్, యశ్వంత్, భావని శంకర్, సాయి ప్రణత్ రెడ్డి, హరి, శివ, టోనీ తదితరులు పాల్గొన్నారు.



మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ రెడ్యా నాయక్, మాజీ కౌన్సిలర్‌ను సన్మానించిన సూర్య యూత్ నాయకులు.

# కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామాలు అభివృద్ధి

## ● బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు సంధీఫ్‌కుమార్

పెద్దేముల్ , మేజర్‌న్యూస్( పిబ్రవరి02): కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంకేమపథకాలను ప్రతి ఒక్కరు సద్విని యోగం చేసుకోవాలని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు సంధీఫ్‌కుమార్ అన్నారు. అదివారం పెద్దేముల్ మండల మంబాపూర్ గ్రామంలో ఎంపీ ప్రత్యేక నిధులతో మంజురైన సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడి నేతృత్వంలో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. రాబోవు రోజుల్లో పల్లెల్లో బీజేపీ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. ప్రతి ఒక్కరు నరేంద్ర మోడి నాయకత్వంను కోరుతున్నారని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ బూత్ అధ్యక్షుడు నరేందర్,పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, దస్తప్ప, దాస్,భీమప్పతో పాటు తదితరులు పాల్గోన్నారు.





పెద్దేముల్ మండల మంబాపూర్‌లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం చేస్తున్న సంధీఫ్‌కుమార్

## లక్ష డప్పులు ... వేల గొంతుల

# వాల్ పోస్టర్ విడుదల





పెద్దేముల్‌లో పోస్టర్‌ను అవిష్కరిస్తున్న ఎమ్మార్పి ఎస్ నాయకులు

పెద్దేముల్ , మేజర్‌న్యూస్( పిబ్రవరి02):

పిబ్రవరి 7న ఛలో హైద్రాబాద్‌లో జరుగు మాదిగల అస్తిత్వమైన లక్షలాది డప్పులు... వేల గొంతుల సాంస్కృత మహ ప్రదర్శన పోస్టర్, కరపత్రాన్ని అదివారం మండల కేంద్రంలోని అంబెద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పి ఎస్ జిల్లా అధ్యక్షుడు కోడిగంటి మల్లిఖార్జన్ మాదిగ ,జిల్లా ప్రధాన కార్యదర్శి స్వామి దాస్ మాదిగ సమక్ష్యంలో అవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.పెద్దేముల్ మండల వ్యాప్తంగా ఉన్న మాదిగ మరియు మాదిగ ఉప కులాలు ప్రజల సంకన డప్పుతో హైద్రాబాద్‌కరు పయనం కావాలని మన అకాక్షనే కెరవేర్చుకోవాలని కోరారు.ఎమ్మార్పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పిలుపు నివ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో బాలు మాదిగ,గోపాల్ మాదిగ,రాజు మాదిగతో పాటు తదితరులు పాల్గోన్నారు.

# ఘనంగా శాంతి, గీత యజ్ఞం



కొడంగల్, ఫిబ్రవరి 2 (మేజర్‌న్యూస్): కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని చిలుముల్‌మైలారంలో శ్రీగీత జ్ఞాన భక్త మండలి హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ జగద్గురు రాములు జన్మదిన మహోత్సవం సందర్భంగా శాంతి, గీత యజ్ఞం ఘనంగా నిర్వహించారు. మూడు రోజుల పాటు నిర్వహించిన కార్యక్రమాలకు వివిధ గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఆదివారం శ్రీ శ్రీ సద్గురు రామబ్రహ్మానంద స్వామి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ భగవాన్ ఆలయ నిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# విద్యారంగానికి కేంద్రం మొండి చేయి : ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్‌కుమార్



చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 2)ః కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో దేశవిద్యారంగానికి మోడీ ప్రభుత్వం మొండి చేయి చూపించిందని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్‌కుమార్ మండిపడ్డారు. ఆదివారం విలేకర్లతో మాట్లాడుతూ.... విద్యను మరింత కార్పోరేట్, ప్రైవేటీకరణకు దగ్గర చేసే విధంగా బడ్జెట్ ప్రవేశపెట్టారని విమర్శించారు. గతంలో కంటే విద్యరంగానికి బడ్జెట్‌లో నామమాత్రంగా 0.2శాతం మాత్రమే పెరిగిందన్నారు. రూ.12467.39 కోట్ల నుండి రూ.12500 మాత్రమే విద్యరంగానికి నిధులు పెరిగాయన్నారు. ఈ నిదులు విద్యరంగా అభివృద్ధికి ఏమాత్రం సరిపోవన్నారు. ఇప్పటికే పాఠశాల విద్యకు దేశంలో నిధుల కొరత తీవ్రంగా ఉందని, పాఠశాల విద్యకు రూ.73008కోట్ల నుండి రూ.78572 కోట్లకు నిధులు కేటాయించారని, రూ.500కోట్లు మాత్రమే పెంచారన్నారు. ఈ బడ్జెట్ పేద విద్యార్థులకు విద్యకు దూరం చేసేవిదంగా ఉందన్నారు. ఉన్నత విద్యకోసం నామమాత్రంగానే 2025-26 బడ్జెట్ కనిపిస్తుందన్నారు. రూ.47619.77 కోట్ల నుండి రూ.50077.95 కోట్లకు పెంచి కేవలం 5శాతం పెరుగుదల చూడవచ్చన్నారు. విద్యరంగానికి నిధులు కేటాయించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు.

# ఘనంగా మణికొండ ప్రభుత్వ పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 02) : మణికొండ ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థుల ఆనందానికి అవధులు లేకుండా పోయింది. ఆటపాటలు, వ్యక్తిగత అనుభూతులు చెప్పుకుంటూ ఒక చోటకు చేరి పూర్వ జ్ఞపకాలను నెమరు వేసుకున్నారు. ఆనాటి ఉపాధ్యాయులు రాక తమకు ఎంతో సంతోషాన్ని తెచ్చి పెట్టిందని పలువురు పూర్వ విద్యార్థులు వ్యక్తపరిచారు. ఆదివారం మణికొండ ప్రభుత్వ పాఠశాల 2002-2003 సంవత్సరం పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు మణికొండలోని ఏకే ఫంక్షన్ హాల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఉపాధ్యాయులు ఎండీ ఫసీయుద్దీన్, యాదగిరి, కమల్‌సింగ్, ప్రభావతి, శ్రీదేవి, అనిత, శైలజలతో పాటు 2002-2003 పూర్వ విద్యార్థులు నవీన్ కుమార్, శ్రీను, సంతోష్, రాఘవేందర్, పద్మారావు, దేవేందర్, రాజు, నర్సింగ్, శ్రీనాథ్, శ్రీకాంత్, కృష్ణ, రమేష్, అనంతరావు, ప్రదీప్ రెడ్డి, శివరాజ్, కుమార్, ఆనంద్, అర్జున్, స్వప్న,



విజయలక్ష్మి, సరిత, రాధిక, శోభ, సౌందర్య, విజయ నిర్మల, దీప, వీరమణి, రజిత, మాధవి, నాగరాణి, నవనీత తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన ఆర్యవైశ్యులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 2)ః చేవెళ్ల మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మలిపెద్ది వెంకటేశంగుప్తా ఆధ్వర్యంలో ఆదివారం చించల్‌పేట గ్రామంలోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే కాలెయాదయ్యను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి చేయాలని, ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదిగేందుకు ప్రోత్సాహం అందించాలని ఎమ్మెల్యేను కోరారు. ఎమ్మెల్యేని కలిసిన వారిలో మాజీ సర్పంచ్ రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, ఆర్యవైశ్య సంఘం సభ్యులు రెడ్డిశెట్టి శ్రీనివాస్‌గుప్త, ప్రభుగుప్తా, నవీన్‌గుప్తా, సాయి, సచిన్ తదితరులు ఉన్నారు.

# మున్సిపల్ కార్మికులకు జీవో 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలి

## -సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్




చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 2)ః చేవెళ్ల మున్సిపల్‌కార్మికులకు జీవో నెం.60 ప్రకారం వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. ఆదివారం మున్సిపల్ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మున్సిపల్‌కార్మికులను పర్మినెంట్ చేయాలని, బీమా సౌకర్యం, ఈఎస్ఐ, పీఎఫ్ అమలు చేయాలన్నారు. కార్మికులకు యూనిఫాం, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, అర్హులైన వారికి కంప్యూటర్ ఆపరేటర్, జవాన్‌గా అవకాశం కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వర్కర్ యూనియన్ నాయకులు ఎల్లయ్య, నరేష్, దస్తాగిరి, జనార్దన్, నర్సింహ్మా, కిష్టయ్య, బుచ్చయ్య, యేసయ్య, వెంకటయ్య, మల్లమ్మ, లక్ష్మి తదితరులు ఉన్నారు.

# న్యూ నంది హిల్స్ ఫేస్ 1 మిడిల్ కాలనీ నూతన కార్యవర్గం ఎన్నిక



బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 02): న్యూ నంది హిల్స్ ఫేస్ 1 మిడిల్ కాలనీ అసోసియేషన్ మూడు నుంచి 6 కమిటీలను శుక్రవారం జనరల్ బాడీ మీటింగ్ అనంతరం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అవుతామని తెలియజేసినట్లు ఒకప్రకటనలో తెలిపారు. నూతన కమిటీ కార్యవర్గం కమిటీ కార్యనిర్వహణ గౌరవాధ్యక్షులు ఎం సూర్యనారాయణ, అధ్యక్షులు చల్లా శేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సిహెచ్ రఘునాథరెడ్డి, కోశాధికారి డి. ఆంజనేయులు, ఉపాధ్యక్షులు ఏ. జానయ్య పటేల్ గిరిధర్, ఎం. రవీంద్ర ముదిరాజ్, సహాయ కార్యదర్శులు మోహనా చారి, ఎల్ రవికిరణ్ పురుషోత్తం, గౌరవ సలహాదారులు సామా భాస్కర్ రెడ్డి, జె.బాలరాజు, కే.నరసింహ రెడ్డి, కమిటీ సభ్యులు పి. గోవింద్, రాందేవ్, శివరాజ్, నరేష్, రాంబాబు, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( ఫిబ్రవరి 02) : మున్సిపల్ కార్మికుల సేవలు అభినందనీయమని తాజా, మాజీ కౌన్సిలర్ వేముల స్వాతి అమరేందర్ రెడ్డి అన్నారు.కౌన్సిలర్ గా ఐదు సంవత్సరాల పదవి కాలం పూర్తి అయిన సందర్భంగా ఆదివారం మున్సిపల్ పరిధిలోని మునగనూర్ గ్రామం 15వ వార్డు సిబ్బందిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా స్వాతి అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎలాంటి పదవి ఆశించకుండా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, మునగనూర్ గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు తమ వంతు కృషి చేస్తున్నామన్నారు.అనంతరం కౌన్సిలర్ గా ఐదేళ్ల పాలనలో ప్రజల సంక్షేమం కోసం శ్రమించిన కౌన్సిలర్ స్వాతి అమరేందర్ రెడ్డిని మున్సిపల్ సిబ్బంది ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# తాజా మాజీ కౌన్సిలర్లకు సన్మానం






అమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 02 )ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డ్ తాజా మాజీ కౌన్సిలర్ కమటం 'రాధమ్మ వెంకటయ్య', 15వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ చెక్కల లక్ష్మణ్ లను ఆదివారం వార్డుల ప్రజలు సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా పదవి కాలం ముగిసిన రాధమ్మ వెంకటయ్య కు అంబేడ్కర్ యువజన సంగం సభ్యులు పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలోనిరంజన్, రామలింగయ్య, బాలరాజ్, మహేష్, మల్లేష్, శేఖర్, చంద్రయ్య, ఆచారి, యాదగిరి, యాదయ్య, రాజు, నరేష్, నర్సింహా, వెంకటయ్య,లాలయ్య, లక్ష్మమ్మ, జంగమ్మ, మాధవి, కృష్ణవేణి, జానమ్మ, రామచంద్రమ్మ పాల్గొన్నారు. అదేవిధంగా 15 వ వార్డు కౌన్సిలర్ లక్ష్మన్ ను ఉదయ్ నగర్ కాలనీ ప్రజలు సన్మానించి అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ కౌన్సిలర్ పదవి కాలంలో కాలనీలో నెలకొన్న అంతర్గత రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, త్రాగునీరు, వీధి దీపాలను ఏర్పాటు చేసి ప్రజల సమస్యలు తీర్చారని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో భూత్ అధ్యక్షులు శ్రీను, కాలనీవాసులు రవి, చక్రపాణి, తిరుపతయ్య, రాజు, కృష్ణయ్య, లక్ష్మయ్య, యాదయ్య, వెంకటయ్య, వెంకటేష్, నిఖిల్, మహిళలు పాల్గొన్నారు.

# మాడ్గుల నూతన సి.ఐ వేణుగోపాల్‌రావుకు ఘనసత్కారం





మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 02): మాడ్గుల పోలీస్ నూతన సర్కిల్‌ఇన్‌స్పెక్టర్‌గా ఆదివారం బాధ్యతలు చేపట్టిన టి. వేణుగోపాల్‌రావుకు కెఎన్ఆర్ సేవాదళం అధ్యక్షులు మెకానిక్ బాబా సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన నూతన సి.ఐకి కెఎన్ఆర్ సేవాదళం తరపున శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా నూతన సి.ఐ వేణుగోపాల్‌రావుకు మాడ్గుల సబ్ ఇన్‌స్పెక్టర్ నాగరాజుగౌడ్, పోలీసు ఉద్యోగులు ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు.

# మాడ్గుల నూతన సి.ఐగా బాధ్యతలు చేపట్టిన వేణుగోపాల్‌రావు




మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 02): మాడ్గుల పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఆదివారం టి. వేణుగోపాల్‌రావు బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు రాచకొండ పోలీస్‌కమీషనర్ సుధీర్‌బాబు ఉత్తర్వుల మేరకు స్పెషల్‌బ్రాంచ్‌నుండి మాడ్గుల సి.ఐగా బదిలీపై వచ్చిన వేణుగోపాల్‌రావు బాధ్యతలు చేపట్టి మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల అధుపుకు పకడ్భందీ చర్యలు చేపడ్తామని తెలిపారు. ప్రజలకు శాంతియుత జీవనం అందించేందుకు పోలీసుశాఖ చేపట్టే చర్యలకు ప్రజలంతా సహకరించాలని ఆయన కోరారు.

# నాగారం సెరినిటీ.... ఉన్నత కిరీటి

- విద్యార్థుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దడంలో సెరినిటీ మోడల్ హై స్కూల్ పాత్రను ఉన్నతమైంది
- వైభవంగా పాఠశాల వార్షికోత్సవం, ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ నేతలు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి తోటకూర వజ్రేష్ యాదవ్,మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి



కీసర, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి02): పేద విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో నాగారం సెరినిటీ హై స్కూల్ ప్రథమ స్థానంలో ఉందని, భావితరాలకు బంగారు భవిష్యత్తును ఇచ్చేందుకు తనదైన పాత్రను పోషిస్తుందని డిసిసి అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ లు పేర్కొన్నారు. నాగారం సెరినిటీ మోడల్ హై స్కూల్ నిర్వహించిన వార్షికోత్సవానికి ముఖ్య అతిథిలుగా వారు విచ్చేసి మాట్లాడారు.... తెలంగాణ రాష్ట్రంలో విద్య వ్యవస్థలో నాగారం సెరినిటీ పాఠశాల తమదైన గుర్తింపు తెచ్చుకున్నదని కొనియాడారు. పేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని అందరికి అనుకూలమైన ఫీజులతో విద్యను అందించడం సెరినిటీ స్కూల్ చేస్తున్న కృషిని ప్రత్యేకంగా అభినందించారు. రానున్న రోజుల్లో సెరినిటీ మోడల్ హై స్కూల్ ఇంత అంతా అంతై మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి మాట్లాడుతూ నాగారం మున్సిపాలిటీలో సెరినిటీ స్కూల్ నాణ్యమైన విద్యను అందించడంలో కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా ముందుకు నడుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్ అనంతరెడ్డి మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్ సెరినిటీ మోడల్ హై స్కూల్ స్పెషల్ కరస్పాండెంట్ నోముల జంగి రెడ్డి సెక్రటరీ వసంత రెడ్డి అడ్మినిస్ట్రేటె ఆఫీసర్ సుబ్బారావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి అధ్యాపకుల బృందం తదితరులు పాల్గొన్నారు.

**విద్యార్థులు ఆలరించిన ప్రదర్శనలు ఎంతో ఆకట్టుకున్నాయి...**



వందలాది మంది విద్యార్థుల తల్లిదండ్రులు ఓపికతో 6 గంటలు నుండి రాత్రి 10 గంటల వరకు విద్యార్థులు విద్యార్థులు ఆలరించిన ప్రదర్శనలు తిలకించారు. ఆటలు పాటలు విద్యార్థుల తల్లిదండ్రులను ఎంతో ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు సెరినిటీ మోడల్ హై స్కూల్ యాజమాన్యం భోజనాన్ని ఏర్పాటు చేశారు. అతిథులకు ఘన సన్మానం చేశారు. సెరినిటీ మోడల్ హై స్కూల్ వార్షికోత్సవానికి హాజరైన అతిథులకు పాఠశాల కరెస్పాండెంట్ నోముల జంగి రెడ్డిలు శాలువతో సత్కరించారు. ఈ సందర్భంలో ఇంటర్మీడియట్ కాలేజీకి ప్రభుత్వం అనుమతిని ఇప్పించాలని నోముల జంగి రెడ్డి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, తోటకూర వజ్రేష్ యాదవ్ లను కోరగా అందుకు వారు స్పందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంచే ఇంటర్మీడియట్ కాలేజీని అనుమతించడానికి తమ వంతు సాయ శక్తుల కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి ఎంతో ప్రాధాన్యతను ఇస్తుందని జవహర్ నగర్ లో 240 కోట్ల రూపాయలతో మరో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తున్నామని జంగయ్య యాదవ్ వెల్లడించారు విద్య వైద్యం పేదలకు అందించేందుకు తమ ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేస్తుందని వెల్లడించారు.

# ర్యాలీని విజయవంతం చేయడానికి నవాబ్ పేట్ మండల నుంచి వేలాదిగా తరలిరావాలి

**మహాజన సోషలిస్ట్ పార్టీ నాయకులు రవి కుమార్ మాదిగ పిలుపు**



నవాబ్ పేట్ మేజర్ న్యూస్(ఫిబ్రవరి 02): ఫిబ్రవరి 7వ తేదీన జరిగే ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణకై మహా ప్రదర్శనకు వేలాదిగా తరలిరావాలని మహాజన సోషలిస్ట్ పార్టీ నాయకులు రవి కుమార్ మాదిగ పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ , ఎం ఎస్ పి, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఇన్చార్జులు ఆధ్వర్యంలో స్థానిక మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద వేలవంతుల లక్ష డప్పుల కార్యక్రమ వాల్ పోస్టర్ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఝుటఇఙ సీనియర్ నాయకులు మాట్లాడుతూ.. ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరగబోయే వేల గొంతులు లక్ష డప్పుల సాంస్కృతిక మహా ప్రదర్శన ర్యాలీని విజవంతం చేసుకోవడానికి నవాబ్ పేట్ మండల లోని ప్రతి గ్రామం నుండి మాదిగలు డప్పు సంకనేసుకుని హైదరాబాద్కు రావాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో వికారాబాద్ ఝుఙఇ సీనియర్ నాయకులు గుట్టకింది రవి కుమార్ మాదిగ మండల సీనియర్ నాయకులు శేఖర్ మాదిగ,రాంచేద్రియ్య అంజయ్య మాదిగ, జాన్ మాదిగ, చెంద్రం మాదిగ, బద్రి మాదిగ,చెంద్రం మాదిగ, చెంద్రయ్య మాదిగ, నగేష్ మాదిగ, మండల ఇంచార్జి చిట్టిగిద్ద కిష్టయ్య మాదిగ, మండల అధ్యక్షులు దాసరి సుధాకర్ మాదిగ, పరమేష్ మాదిగ రాజేందర్ మాదిగ శ్రీనివాస్ మాదిగ యాదగిరి మాదిగ అనిల్ మాదిగ రాములు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ నిధులతో జిల్లాలో సిసి రోడ్డు నిర్మాణ పనులు

- దిశ కమిటీ మెంబర్ వడ్ల నందు

మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 02): ఎంపీ నిధులతో జిల్లాలోనే సీసీ రోడ్డు చేపట్టడం జరుగుతుందని దిశ కమిటీ మెంబర్ వడ్ల నందు అన్నారు. ఆదివారం మెమిన్ పేట మండల పరిధిలోని మేకవనంపల్లి గ్రామంలో 5 లక్షల రూపాయలతో బిసి కాలనీలో సిసి రోడ్డు నిర్మాణ పనులను బిజెపి మండల పార్టీ అద్యక్షుడు ఆశి రెడ్డితో కలిసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధితోనే దేశం అభివృద్ధి అనే సిద్ధాంతం తోనే ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి వికారాబాద్ జిల్లాకి 4 కోట్ల నిధులు ఇవ్వడం జరిగిందన్నారు. దానిలో భాగంగానే గ్రామంలో సిసి రోడ్ నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. మేకవనం పల్లి గ్రామంలో బీజేపీ పార్టీ చాలా ఉత్సాహంతో అభివృద్ధి కార్యక్రమాలలో అందరికంటే ముందు ఉండి సీసీ రోడ్ నిర్మాణం చేపట్టటం అభినందనీమన్నారు. ఈ కార్యక్రమంలో దిశా కమిటీ మెంబర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి, జేకేయం ఆర్ ఫౌండేషన్ సభ్యులు రాములు మోమిన్ పెట్ మండల అధ్యక్షుడు ఆశీరెడ్డి, మాజీ అధ్యక్షులు భుజంగ రెడ్డి, లక్ష్మారెడ్డి,



మండల కిషన్ మోర్చా అధ్యక్షులు రాజిరెడ్డి, జే.సంగారెడ్డి, ఈ.విట్టల్ స్వామి, జిల్లా కార్యదర్శి మల్లేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల లక్ష్మయ, శ్రీశైలం గౌడ్, బిజెపి ధార్మిక్ సెల్ కన్వీనర్ మోహన్ రెడ్డి, ప్యాట శంకర్, జి యాదగిరి, రాములు, పి.నితీష్ రెడ్డి,కే.సంతోష్ రెడ్డి, కే. శ్రీనివస్,జె.వెంకట్ గౌడ్, వి.సంతోష్ కుమార్, కోటిపల్లి శ్రీనివాస్ టి. సుభాష్ గౌడ్,జై.కిరణ్ కుమార్, జి మహేష్, రాజేష్, జె కిరణ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామానికి చెందిన కురువ వెంకటయ్య కుమార్తె వివాహ వేడుకల్లో మాజీ ఎంపీటీసీలు. ఆర్ రాములు, ముద్దం సంగయ్య యాదవ్, ఎంకేపల్లి వెంకటయ్య, ముద్దం అనంతయ్య, మోహిన్ పాషా, షేర్ ఖాన్, డి శ్రీనివాస్ పవన్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు. **దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 02):**

# పెళ్ళీవేడుకల్లో మాజీ జడ్పీటీసీ కొప్పుల



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 02): వికారాబాద్జిల్లా మదనపల్లి సంగ మేశ్వర ఆలయంలోదోమ మండల సాక్షి పత్రిక రిపోర్టర్ యాదగిరి –మేఘన వివాహేము ఆదివారం జరిగింది. ఈ వివాహ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ కొప్పుల నాగిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మల్లేశం, మండల సర్పంచ్ల సంగం మాజీ అధ్యక్షులు కె.రాజిరెడ్డి మోత్కుర్ మాజీ ఉప సర్పంచ్ శ్రీకాంత్ లు పాల్గొని నూతన వాదువరులను ఆశీర్వదించారు.

# అభిషేక్ స్ఫూర్తి భేష్..!

- బాడీ బిల్డింగ్‌లో సత్తా గర్వకారణం
- పిఆర్టియు టిఎస్ యాలాల శాఖ అధ్యక్షులు సి, కృష్ణరెడ్డి, జనరల్ సెక్రెటరీ సిహెచ్ రాములు



యాలాల మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 02): మండలం తాండూరు పట్టణంలో చదువుకుంటూనే బాడి బిల్డింగ్ లో సత్తా చాటిన అభిషేక్ స్వామి స్ఫూర్తి భేష్ అంటూ పిఆర్టియు నాయకులు అభినందించారు.పాత తాండూరుకు చెందిన కోటేశ్వర దేవాలయం పూజారి శేఖర స్వామి తనయుడు అభిషేక్ స్వామి హైదరాబాద్ మల్లాపూర్ లో జరిగిన నేషనల్ స్థాయి అండర్ 20 విభాగంలో జరిగిన బాడి బిల్డింగ్ పోటీలలో ప్రథమ బహుమతి,మ్యాన్ ఫిజిక్ విభాగంలో తృతీయ బహుమతి సాధించి తన ప్రతిభను చాటుకున్నారు,పిఆర్టియు టిఎస్ యాలాల శాఖ అధ్యక్షులు సి, కృష్ణరెడ్డి,జనరల్ సెక్రెటరీ సిహెచ్ రాములు, వ్యాపారవేత చాట్ల విశ్వనాథ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... నేటి యువత చదువుతోపాటు క్రీడల్లో ప్రావీణ్యం చూపి ప్రతిఒకరు అన్ని రంగాలలో రాణించాలన్నారు,ప్రతి ఒక్క యువత తాండూర్ బిడ్డను స్ఫూర్తిగా తీసుకుని యువత చెడు మార్గంలో వెళ్లకుండా అభిషేక్ స్వామి స్ఫూర్తిగా తీసుకోవాలి, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.

## మంత్రి పొన్నం, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన ఘట్‌కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలు యాదవ్

ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి, 02): మంత్రి పొన్నం, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను కాంగ్రెస్ ఘట్‌కేసర్ మున్సిపల్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలు యాదవ్ కలిశారు. ఆదివారం నగరం నుండి జనగాం వెళ్తున్న ఇరువురు ఘట్‌కేసర్‌లోని వందన హోటల్ వద్ద ఆగగా వారిని ముత్యాల్ యాదవ్‌తో పాటు మున్సిపల్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.

# బడ్జెట్ కేటాయింపులో తెలంగాణకు మొండిచేయి

● మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి

కందుకూరు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 02):బడ్జెట్ కేటాయింపులో తెలంగాణ రాష్ట్రానికి మొండిచేయి చూపడం వివక్ష లో భాగమని మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు. కేంద్రం రిక్తహస్తంపై కాంగ్రెస్ ఆగ్రహం చేస్తూ నియోజకవర్గం ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే కిచెన్నగారి లక్ష్మ రెడ్డి ఆదేశాల మేరకు కందుకూరు, తుక్కుగూడ నుంచి ట్యాంకు బండ్ కు..అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన ధర్నాకు నియోజకవర్గం సీనియర్ నాయకులు బొక్క జంగారెడ్డి, పీసీసీ మెంబర్ సీనియర్ నాయకులు దేపా భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా బయలు దేరారు. ఈ సందర్భంగా బొక్క జంగారెడ్డి మాట్లాడుతూ... కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రంపై వివక్ష చూపుతుందని అన్నారు. ముఖ్య ప్రాజెక్టులకు రిక్తహస్తం అందించ టంపై అభివృద్ధి ని అడ్డుకోవడమే అని అన్నారు. బడ్జెట్ పై రాష్ట్ర ప్రజలకు బీజేపీ నాయకులు సమాధానం చెప్పాలని ఆయన పేర్కొన్నారు. ఈ ధర్నా కార్యక్రమనీకి బయలుదేరిన నాయకులు స్టేట్ ఎస్సీ కమిటీ మెంబర్ నందిగామ నర్సింహా,



ధర్నాకు బయలు దేరినా జంగారెడ్డి నాయకులు

నియోజకవర్గం మైనరిటి అధ్యక్షులు షేక్ యూసఫ్ ఖద్రి, సీనియర్ నాయకులు డిల్లి శ్రీధర్ ముదిరాజ్, రాజు,కంబాల విష్ణు వర్ధన్ రెడ్డి, నాయక్,యాదయ్య,మన్నా రవి కుమార్,పందుల వెంకట్ గౌడ్, చేవంగి ప్రవీణ్,నడికూడా శివ, లాజర్, సుభాష్, వత్తుల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రపద్దులో వాటా దక్కకున్న అభివృద్ధి ఆగదు.. కె ఎల్ ఆర్

● గ్రామాలకు వచ్చే బీజేపీ నేతలను నిలదీయండి..
● కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై మోడీ సర్కార్ వివక్ష

బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 02):కేంద్ర బడ్జెట్లో కాంగ్రెస్ పాలిత తెలంగాణ రాష్ట్రాన్ని చిన్నచూపు చూసినా... అభివృద్ధి, సంక్షేమం ఆగదని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.ఫ్యూచర్ సిటీలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న స్కిల్ యూనివర్సిటీ సహా పాలమూరు,రంగారెడ్డి, మెట్రో కారిడార్ ఆర్ ఆర్ ఆర్ నిర్మాణాల కోసం కేంద్రానికి ప్రతిపాదనలు పంపినా పట్టించుకోలేదని కె ఎల్ ఆర్ విమర్శించారు. కేంద్రపద్దులో రాష్ట్రానికి కనీస వాటా దక్కకపోవటంపై బీజేపీ నాయకులు,



కేంద్రమంత్రులు ఇప్పటికైనా స్పందించాలని ఆయన కోరారు. బీజేపీ చూపుతున్న వివక్షతను రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ ప్రజలు అర్థం చేసుకోవాలని కేఎల్ఆర్ కోరారు. ఏ మోఖం పెట్టుకుని వచ్చే పంచాయతీ ఎన్నికల్లో ఓట్లు అడుగుతారని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ప్రశ్నించారు. సవతి తల్లి ప్రేమను చూపకుండా అన్ని రాష్ట్రాలను సమానంగా చూడాలని కాంగ్రెస్ నేత లక్ష్మారెడ్డి కోరారు. మహేశ్వరం నియోజకవర్గం మహానగరంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ అన్ని విధాల కృషి చేస్తుందని కేఎల్ఆర్ అన్నారు.

# గ్రామీణ క్రీడాకారులకు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రోత్సాహం

● షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

నందిగామ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 02): గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ తెలంగాణలో క్రీడాభివృద్ధికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తున్నట్లు షాద్‌నగర్ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వరంగసంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. క్రీడాకారులంతా తమలోని ప్రతిభను చాటి జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. నందిగామ మండల కేంద్రంలో మాజీ ఎంపిటిసి కొమ్ము కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్‌పిఎల్ -8 క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఆదివారం ఎమ్మెల్యే వీర్లపల్లి, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, మాజీ ఎంపిపి శివశంకర్‌గౌడ్, పలువురు నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి హాజరై విజేతలైన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువతపైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని ,యువకులు, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో ప్రతిభ సాధించాలన్నారు. టోయువతను ప్రోత్సహిస్తూ టోర్నమెంట్ ఏర్పాటుచేసిన మాజీ ఎంపీటీసీ కొమ్ము కృష్ణను ఎమ్మెల్యే వీర్లపల్లి, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లిలు


విజేత జట్టుతో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే నాయకులు

అభినందించారు. అనంతరం విజేత జట్లకు వారు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు చంద్రపాల్ రెడ్డి, నర్సింహులు, చించేటి కృష్ణ గౌడ్, బొమ్మగల నర్సింలు, బి జంగయ్య గౌడ్ ,విక్టరీ కృష్ణ, పి రఘు, ముబారక్, బాలరాజు గౌడ్, రాయికల్ శీను, త డకల జంగయ్య, బాలరాజ్ చిలకమర్రి నర్సింలు, యాదవ్, అంజి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశగతినే మార్చే విధంగా ఉంది

**బిజెపి కూకచర్ల మండల అధ్యక్షుడు వెంకటేష్ ముదిరాజ్**

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 02):** కేంద్ర ప్రభుత్వం శనివారం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశగతిని మార్చే విధంగా ఉందని, పేద, మధ్య తరగతి ప్రజలు, యువత, రైతుల సంక్షేమానికి ఎంతో ఉపయోగకరంగా ఉందని బిజెపి కుల్కచర్ల మండల బిజెపి అధ్యక్షుడు గుడాల వెంకటేష్ ముదిరాజ్ చెప్పారు. ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామన్ శనివారం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని రంగాల ప్రజలకు ఆమో దయోగ్యకరంగా ఉందన్నారు. ఇది సంస్కరణల బడ్జెట్ అని 2027 నాటికి భారత్ను మూడో ఆర్థిక వ్యవ స్థగా అవతరించే ఆ దిశగానే బడ్జెట్ను రూపొందించడం గొప్ప విషయమన్నా రు. ఉద్యోగులకు 12 లక్షల రూపాయ ల వరకు పన్ను మినహాయింపు ఇవ్వ డం విప్లవాత్మకమైన చర్యగా ఉందని, తద్వారా ఒక్కొక్క ఉద్యోగికి సగటున 85 వేల రూపాయలు ఆదాయం అవుతుందని, బిజెపి ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల పక్షపాతి అన దానికి ఈ బడ్జెట్ నిదర్శనమని ఆయ న స్పష్టం చేశారు. ఈ బడ్జెట్లో 7.7 కోట్లమంది రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డుల పేరిట రుణాలు ఇవ్వడమే ల క్ష్యంగా కేంద్రం పెట్టుకోవడం చారిత్రా త్మకమని పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని 50 లక్షల మంది రైతులకు బ్యాంకుల ద్వారా క్రెడిట్ (రుణం) లభించే అవకాశం ఉందన్నారు.



# దివ్యాంగులకు స్వయం ఉపాధి కోసం దరఖాస్తుల ఆహ్వానం

మేడ్చల్ జిల్లా మహిళ శిశు సంక్షేమ
శాఖ అధికారిణి స్వర్ణ లత

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 02): మేడ్చల్ జిల్లాలోని దివ్యాంగుల కోసం 2025 ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక పునరావాస పథకం కింద స్వయం ఉపాధి అవకాశాలను కల్పిం చేందుకు ప్రభుత్వం నాన్ బ్యాంక్ లింకేజీ యూనిట్ల దరఖాస్తుల ను స్వీకరిస్తోంది.జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత ఈ విషయాన్ని వెల్లడిస్తూ, ఆసక్తి గల దివ్యాంగులు ఫిబ్రవరి 12 లోగా దరఖాస్తు చేసుకోవాల్సిందిగా సూచించారు. దరఖాస్తు ప్రక్రియ: ఆన్లైన్ దరఖాస్తు లింక్: https://tgob-mms.cgg.gov.in దరఖాస్తు చివరి తేది: ఫిబ్రవరి 12స్వయం ఉపాధి కోసం ఆసక్తి ఉన్న దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.



## జామియా రియాజుల్ ఇస్లాం మదర్సాలో హిఫ్జ్-ఎ-ఖురాన్ సభ...


**మదర్సాలో హిఫ్జ్-ఎ-ఖురాన్‌ను పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రదానం చేసిన మాజీ మేయర్ అమర్ సింగ్.**

మేడిపల్లి ,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 02):పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జామియా రియాజుల్ ఇస్లాం మదర్సాలో హిఫ్జ్-ఎ-ఖురాన్ సభను ఆదివారం ఘనంగా నిర్వహించి సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ వేడుకలకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్. మాజీ మేయర్ అమర్ సింగ్. మాజీ డిప్యూటి మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్‌లు ముఖ్యఅతిదిగా హాజరైనారు. అనంతరం మదర్సా విద్యార్థులు హిఫ్జ్-ఎ-ఖురాన్ ను పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా అమర్ సింగ్ మాట్లాడుతూ.. విద్యార్థుల కృషిని ప్రశంసిస్తూ, మతపరమైన విద్యాప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అనంత రెడ్డి. నాయకులు ఇర్ఫాన్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి...

## జిల్లా ఇంటర్ నోడల్ అధికారి ఎన్.శంకర్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 02): నేటి నుండి జరిగే ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఇంటర్ నోడల్ అధికారి ఎన్. శంకర్ అన్నారు. ప్రాక్టికల్ పరీక్ష ప్రారంభమైన 15 నిముషాల తర్వాత విద్యార్థులను అనుమతించబోమని అన్నారు.ప్రాక్టికల్ పరీక్ష కేంద్రాలలో కంప్యూటర్, ఇంటర్నెట్, ప్రింటర్ వంటి సౌకర్యాలతో పాటు ప్రతి సైన్స్ ల్యాబ్‌లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. తెలంగాణ ఇంటర్ బోర్డు అధికారులు సీసీ కెమెరాల ద్వారా ప్రాక్టికల్ పరీక్షలను పర్యవేక్షిస్తారని అన్నారు.పరీక్ష నిర్వహణలో పాల్గొనే సిబ్బంది గుర్తింపు కార్డులు తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు.తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు నిబంధనల ప్రకారమే పరీక్షలు నిర్వహించాలన్నారు. ఇంటర్ జనరల్ ద్వితీయ సంవత్సరం లో 3782,ఒకేషనల్ ప్రథమ సంవత్సరంలో 797 మంది, ఒకేషనల్ ద్వితీయ సంవత్సరంలో 1336 మంది విద్యార్థులు ప్రాక్టికల్ పరీక్షలకు హాజరవుతున్నారని అన్నారు.జనరల్ ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణ కోసం 38, ఒకేషనల్ పరీక్షల కోసం 10 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. విద్యార్థులకు ఉదయం 9 గంటల నుండి 12 వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు ప్రతి రోజు 2 విడతలలో, బ్యాచ్‌ల వారీగా పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు. విద్యార్థులు ఒక గంట ముందుగా పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. ప్రాక్టికల్ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్స్, ప్రాక్టికల్ టైమ్ టేబుల్ వారు చదువుతున్న కళాశాల ప్రిన్సిపాళ్ళ దగ్గర నుండి తీసుకోవచ్చునని తెలిపారు.ప్రాక్టికల్ పరీక్షల సమయంలో విద్యార్థులు పరీక్ష సమయానికి కనీసం ఒక గంట ముందు చేరు కునేలా విద్యార్థులకు వారి తల్లి దండ్రులు సహకరించాలని అన్నారు.పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ తగిన ఏర్పాట్లు చేస్తుందని అన్నారు.

## అభినందన సభ...మాజీ చైర్మన్ చంద్రా రెడ్డికి నేతాజీ నగర్ కాలనీవాసుల ఘన సత్కారం



**కీసర,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 02):** నాగారం మున్సిపల్ నేతాజీ నగర్ కాలనీ వాసులు మాజీ చైర్మన్ చంద్రా రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, 16వ వార్డు మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్, బిజ్జ శ్రీనివాస్ గౌడ్ లకు ఆత్మీయ అభినందన సభ నిర్వహించారు. ఆదివారం జరిగిన పదవి విరమణ ఆత్మీయ అభినందన సభలో వారిని కాలనీ వాసులు ప్రత్యేకంగా సన్మానించుకున్నారు. 5 ఏండ్ల పరిపాలనలో చైర్మన్‌గా కౌకుట్ల చంద్రా రెడ్డి కాలనీ అభివృద్ధికి ఎంతో కృషిచేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నేతాజీ నగర్ కాలనీ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, నర్సిరెడ్డి, జనరల్ సెక్రెటరీ చంద్రశేఖర్, సలహాదారులు కేశవరెడ్డి, ఓదెలు మరియు ఇతర అసోసియేషన్ సభ్యులు కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మాదిగలందరు ఫిబ్రవరి 7కి సిద్ధం కండి

● హైదరాబాద్ నడిబొడ్డున లక్ష డప్పులు, వేల గొంతులతో మార్మోగిపోవాలి ● కీసరలో వాల్ పోస్టర్ ఆవిష్కరించిన జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్. వై అశోక్, మండల ఎంఆర్పీఎస్ కమిటీ





కీసర,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి.02): మాదిగలందరు ఫిబ్రవరి 7 మహాసభకు డప్పులతో సిద్ధంగా ఉండాలని జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్. వై అశోక్ పిలుపునిచ్చారు. ఆదివారం MRPS (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) కీసర మండల కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షులు బక్కని కుమార్ మాదిగ, ప్రధాన కార్యదర్శి కర్రె గణేష్ మాదిగల సౌజన్యంలో లక్ష డప్పులు, వేల గొంతుల కార్యక్రమం వాల్ పోస్టర్ ను కీసర ప్రధాన చౌరస్తాలోని డా. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరణ జరిగింది. ఈ మేరకు వాల్ పోస్టర్ ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్. వై అశోక్, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎంఎస్ఎఫ్) మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కేశపాగ రాం చందర్ మాదిగలు విచ్చేశారు.

**58 ఉపకులాల ఆత్మగౌరవం**

ఫిబ్రవరి 7న హైదరాబాద్ నడిబొడ్డున పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపును విజయవంతం చెసేందుకు మాదిగలందరు సిద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్. వై అశోక్ పిలుపునిచ్చారు. లక్ష డప్పులు, వేల గొంతులలో కీసర మండలంలోని ప్రతి గ్రామం నుండి, ఇంటి నుండి మాదిగ బిడ్డలందరు డప్పును భుజాన వేసుకొని హైదరాబాద్ కి తరలిరావాలని కోరారు. 30యేండ్లుగా పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఒక్కే కండువా, ఒక్కే సిద్ధాంతం, ఒక్కటే పోరాటం ఎస్సి వర్గీకరణపై పోరాటం చేస్తున్నారని నేడు అది తుది దశలో ఉందని గుర్తుచేశారు. ఎస్సి 58ఉప కులాలు వర్గీకరణకై పోరాటం చేస్తుంటే ఒక్క కులం మాత్రమే ఆర్థిక, రాజకీయ పలుకుబడితో అడ్డుకుంటుందని దానికి హైదరాబాద్ వేదికగా లక్ష డప్పులతో రాష్ట్ర సర్కారు కి సెగ తగిలేలా డప్పులతో నిప్పులు కురూపించేందుకు మాదిగలందరు సిద్ధం కావాలన్నారు. మాదిగ బిడ్డలను ఐక్యం చేసే దిశగా అతిధులు డప్పులను మోగించి ఉద్యమ పాటలు పాడారు. అనంతరం కీసర చౌరస్తా నుండి డప్పులతో భారీ ర్యాలీ నిర్వహించారు. కీసర మండల MRPS ఇంచార్జి బుడిగే జగన్ మాదిగ, మాజీ ఎంపీపీ రామారం సుజాత మాదిగ, మండల ఉపాధ్యక్షులు కంచమీది సంతోష్ మాదిగ, తుడుం శ్రీనివాస్ మాదిగ, అధికార ప్రతినిధి గంగి ఆంజనేయులు మాదిగ, కార్యవర్గ సభ్యులు మలగళ్ల శ్రీనివాస్ మాదిగ, కానుకుంట్ల శ్యాం మాదిగ, సీనియర్ నాయకులు రొంఢ్ల కృష్ణ మాదిగ, గరుగుల మల్లేష్ మాదిగ,మొరుగు రవీందర్ మాదిగ, చినింగని ఆనంద్ మాదిగ, మంచాల శ్రీకాంత్ మాదిగ, చినింగని బాల్ రాజ్ మాదిగ, చినింగని సుధాకర్ మాదిగ, రామారం రమేష్ మాదిగ, తుడుం బాల్ రాజ్ మాదిగ, మంచాల జగన్నాథం మాదిగ, మొరుగు మహేష్ మాదిగ, ఎర్రోల సాయిలు మాదిగ, తుడుం భరత్ మాదిగ, పరమేష్ మాదిగ, గడ్డం రాహుల్ మాదిగ, పుంద్రు శివరాజ్ మాదిగ, నత్తి భూపాల్ మాదిగ, ముక్క కుమార్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధియే ప్రథమ లక్ష్యం

● మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నరసింహ నాయక్



చౌడాపూర్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 02 ): చౌడాపూర్ మండల పరిధిలోని వాల్య నాయక్ తండాలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారం ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ క్రింద విడుదలైన 10 లక్షలతో సిసి రోడ్డు పనులను చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ కుమార్,ఉపాధ్యక్షుడు నరసింహ నాయక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ పట్టణాలు మండలాలు అభివృద్ధి చెందాలంటే గ్రామాలే కీలకమని అందుకే గ్రామాల అభివృద్ధియే ప్రథమ లక్ష్యంగా గ్రామాలను అభివృద్ధి పరుస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు శివరాం నాయక్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం,వెంకటయ్య గౌడ్,మండల ఎస్టీ సెల్ నాయకులు లావద్యా శ్రీనివాస్, శ్రీశైలం,మోతిలాల్,లోక్య శ్రావణ్,హరిచందర్, రవి,బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల ఐక్యతను చాటుదాం

● కదలిరా–ఓ మాదిగన్న

పూడూర్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 2): ఈనెల 7న హైదరాబాద్‌లో జరిగే లక్ష డబ్బులు,వేల గొంతుల కార్యక్రమాలు విజయవంతం చేయాలని మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆనంద్, బహుజన నాయకులు దేవనోని గూడ వెంకటయ్య, కొండపల్లి రమేష్ లు పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని పెద్ద ఉమ్మెంతాల్ గ్రామంలో ఈనెల 7న జరిగే లక్ష డప్పులు వేల గొంతుల సభను విజయవంతం చేయాలని గోడ పత్రికలు ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎస్సీ ఏబిసిడి వర్గీకరణతో మాదిగల తలరాతలు మారుతాయి అని అన్నారు. మందకృష్ణ మాదిగ గత 30 ఏళ్లుగా అలుపెరగని పోరాటం చేస్తున్నారని మద్దతుగా మనమందరం కలిసి నడుద్దామని అన్నారు. మాదిగ బిడ్డ ఓ డప్పు సంకనేసుకుని ఉద్యమానికి నడుం బిగించాలని సూచించారు.



హైదరాబాదులో జరిగే భారీ బహిరంగ సభకు ఏడు రాష్ట్రాల నాయకులు వస్తున్నట్లు తెలిపారు. మాదిగలందరూ ఐక్యతను ప్రదర్శించి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముక్కంటి, రమేష్, మండల అధ్యక్షులు, శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు,సత్తయ్య, నర్సింలు, విజయ్,యాదయ్య, అనిల్ ,సుధాకర్, రాందాస్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ నియోజకవర్గానికి 4.50 కోట్ల ఎంపీ నిధులతో అభివృద్ధి పనులు...

● మేకవనంపల్లిలో నూతన సీసీ రోడ్ల పనులు ప్రారంభం ● జిల్లా దిశా కమిటీ మెంబర్ వడ్ల నందు



మొమిన్ పేట్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 02):భారత ప్రభుత్వ విప్, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో కేంద్రం నిధుల నుంచి మొట్టమొదటిసారిగా వికారాబాద్ జిల్లాలోని మోమిన్ పెట్ మండలంలోని మేకవనం పల్లి గ్రామ సిసి రోడ్ నిర్మాణ పనులు చేపట్టడం జరిగింది. వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్, జిల్లా దిశా కమిటీ సభ్యులు “వడ్ల నందు”, డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి, మండల బిజెపి అధ్యక్షులు ఆశీరెడ్డి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహించి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జేకేయంఆర్ ఫౌండర్ రాములు, మోమిన్ పెట్ మండల్ మాజీ అధ్యక్షుడు భుజంగరెడ్డి, మోమిన్ పెట్ మండల్ మాజీ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, మోమిన్ పెట్ మండల కిషన్ మోర్చా అధ్యక్షులు రాజిరెడ్డి, జే.సంగారెడ్డి, విట్టల స్వామి, జిల్లా కార్యదర్శి మల్లేష్ యాదవ్, మర్పల్లి మండల ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల లక్ష్మయ్య, శ్రీశైలం గౌడ్, బిజెపి ధార్మిక్ సెల్ కన్వీనర్ మోహన్ రెడ్డి, ప్యాట శంకర్, జి యాదగిరి, రాములు, పి.నితీష్ రెడ్డి, కే.సంతోష్ రెడ్డి, కే. శ్రీనివాస్,జె.వెంకట్ గౌడ్,వి.సంతోష్ కుమార్, కోట్పల్లి శ్రీనివాస్, టి. సుభాష్ గౌడ్,జై.కిరణ్ కుమార్, జి మహేష్, న్.రాజేష్, జె కిరణ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# లత వెల్మారెడ్డి మేడ్చల్ మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా నియామకం



షామిర్ పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 02): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా లత వెల్మారెడ్డి నియమితులయ్యారు. ఆమె పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు అలకాలంబకి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావుకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ కి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజనాల లక్ష్మికి, డిసిసి అధ్యక్షుడు హరి వర్ధన్ రెడ్డికి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వజ్రేష్ యాదవ్ కి,మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులుకి ఆమె ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తన కొత్త బాధ్యతల్లో పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని లత వెల్మారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె కొల్తూరు గ్రామ మూడు చింతలపల్లి కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.




కీసర పోలీస్ స్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించిన నూతన సిఐ కె. శ్రీనివాస్ ని నాగారం మున్సిపల్ మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. తమరి విధి నిర్వహణలో తమ వంతుగా తోడ్పాటును ఎల్లవేళలో అందిస్తామని, ప్రజలకు మనోధైర్యాన్ని భద్రత భరోసా కల్పించాలని పోలీసు శాఖ అంటే శ్రీరామరక్ష లాగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, రామక్కపేట రవీందర్ రెడ్డి, నక్క కిషోర్ గౌడ్, పాల్గొనడం జరిగింది....

కీసర, మేజర్ న్యూస్:

# మద్యపాన నిషేదిత గ్రామం రుద్రారం

● మాజీ సర్పంచ్ వెంకటయ్యను సన్మానించిన కొప్పుల రాజశేఖర్ రెడ్డి


మాజీ సర్పంచ్‌ను సన్మానిస్తున్న కొప్పుల రాజశేఖర్

ధారూర్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 02)ః మండలపరిదిలోని రుద్రారం గ్రామంలో గత 10 సంవత్సరాలుగా మద్యపాన నిషేధం అమలవుతున్నది. ఈ గ్రామాన్ని ఆదివారం దిశా కమిటీ మెంబర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలోని యువతను అభినందిస్తూ ఈ మంచి కార్యానికి నాందిపలికిన వారికి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటయ్య మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలో మద్యం నిషేధం జరుగుతున్న గ్రామాల్లో దిశా కమిటీ మెంబర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి సందర్శించడం, ఈ కార్యక్రమాన్ని ప్రోత్సహించటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అందులో భాగంగా నాలుగు రోజుల క్రితం పులిమద్ది గ్రామం, ధారూర్ మండలంలోని ఘట్టే పల్లి గ్రామాన్ని కూడా సందర్శించడం జరిగిందన్నారు. మా గ్రామాన్ని కూడా సందర్శించండని కోరగా గ్రామానికి రావడం జరిగిందని తెలిపారు. ఇన్ని రోజులు మేము చేస్తున్నదాన్ని వచ్చి గుర్తించటం మాకు చాలా ఆనందంగా ఉందన్నారు. నేడు ప్రస్తుత సమాజంలో ఉన్న ఆర్థిక పరిస్థితుల దృశ్య ఎక్కువ శాతం మంది మద్యానికి బానిసలై ఆర్థికంగా నష్టపోయి కుటుంబాల మధ్య గొడవలు జరిగి రోడ్డు పాలవుతున్నారని అన్నారు. మా గ్రామంలో పీర్ల పండుగ రోజు సారాయి అమ్మే వారిపై దాడి జరిగిందని గ్రామస్తులపై కూడా జరిగిందని దీంతో సారాయి అమ్మకం నిషేధం తర్వాత గ్రామంలో షాపుల్లో మద్యం అమ్మకం మొదలు అయింది. మద్యపానాన్ని కూడా నిషేధించాలని గ్రామ పెద్దలు యువత అంతా కలిసి 2014వ సంవత్సరంలో గ్రామంలో ఎవరైనా మద్యం అమ్మినచో 50,000 రూపాయల జరిమానా మద్యం తాగిన 5000 రూపాయల జరిమానా అని తీర్మానించి ధరూర్ పోలీస్ స్టేషన్కు వెళ్లి చెప్పి గ్రామంలో ఈ యొక్క తీర్మానాన్ని అమలు చేయడం జరిగింది. అప్పటినుంచి ఇప్పటివరకు ఈ గ్రామంలో అందరూ తీర్మానానికి కట్టుబడి ఉన్నారు. మా గ్రామంలో ఉన్న ఎక్కువ శాతం మంది యువత మద్యం విక్రం చేయకుండా ఎవరు మద్యం తీసుకోకుండా చాలా జాగ్రత్తలు తీసుకొని ఊరిలో అందరూ మంచిగా కలిసికట్టుగా ఉండేలా చేయడం జరిగిందని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం దిశా కమిటీ మెంబర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలోని కొన్ని గ్రామాల్లో మద్యం ఏరులై పారుతుంది అని తెలిపారు. మద్యానికి ఎక్కువ శాతం యువత బానిసై అనారోగ్యానికి గురవుతున్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వ విధానాల పైన ప్రజలు చైతన్యవంతులై ప్రశ్నించాలి, అవసరమైతే పెద్ద ఎత్తున ఉద్యమం చేయవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ రుద్రారం గ్రామంలో యువత మద్యపాన నిషేధం విధించి చాలా మంచి కార్యక్రమం నిర్వహిస్తున్నారని, ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయడం వల్ల యువత దేశానికి ఎంతో మేలు చేసిన వారు అవుతారని తెలిపారు. ఈ గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని చుట్టుపక్కల ఉన్న గ్రామాల్లో కూడా ఇదే కార్యక్రమాన్ని యువత నిర్వహించడం వల్ల చాలా గ్రామాల్లో మార్పు వస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి, జి యాదగిరి, ప్యాట శంకర్,సుధికర్ ఆచార్య,విజయలక్ష్మి, వెంకటయ్య, రామచంద్రయ్య, అనిల్ కుమార్,బి.వెంకటయ్య, గోరయ్య, కే శ్రీనివాస్, జి మల్లేష్, గ్రామ పెద్దలు,యువత,మహిళలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి, ఇద్దరికి తీవ్ర గాయాలు





శామీర్ పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 02)ః

మూడు చింతలపల్లి మండలం కేశవరం గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు బైక్ పై ప్రయాణిస్తున్న సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలు తగిలాయి. శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం ఈ ఘటన చోటుచేసుకుంది. గ్రామస్థుల కథనం ప్రకారం, మణిదీప్ తన కొత్త పల్సర్ 220 బైక్ పై స్నేహితులు బన్నీ యాదవ్ (22), మధుతో కలిసి మూడు చింతలపల్లి మండల కేంద్రానికి వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో బన్నీ యాదవ్ బైక్ నడుపుతుండగా, త్రిపుల్ రైడింగ్ చేస్తూ గ్రామ శివారులోని మూలమలుపు వద్ద అదుపు తప్పి బైక్ నుంచి పడిపోయారు. ఈ ప్రమాదంలో బన్నీ యాదవ్ అక్కడికక్కడే మృతి చెందగా, మణిదీప్, మధులకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# నేటి నుంచి కోదండ సీతారామ స్వామి బ్రహ్మోత్సవాలు

## ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి...


ఆలయంలో కొలువైన విగ్రహమూర్తులు


ఆలయ ధర్మకర్త రమేషాచార్యులు

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 02): కుల్కచర్ల మండల పరిధిలోని పుట్టాపహాడ్ (వాల్మీకగిరి) గ్రామంలో నేటి నుంచి మూడు రోజులు పాటు జరిగే శ్రీ కోదండ సీతారామ స్వామి బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఆలయ ధర్మకర్త విశ్వకర్మ రమేశా చార్యులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శ్రీ శంకరాంబ యోగిని (వేముల ఆశ్రమం), శ్రీనివాసాచార్యులు (ఎదిరే) సమబక్షంలో నేడు ఉదయం, సుప్రభాతం, అఖండ దీ పారాధన, దళశారాధన, శ్రీ గణపతి పూజ, నవగ్రహ పూ జ, సీతారామ, శ్రీ హన్ మాన్, క్రీ గాయత్రి దేవి, శివలింగ పూజ, నాగదేవత, రేణుక ఎల్లమ్మ దేవత శ్రీ వీరహన్ మాన్, శ్రీ గురుదత్తా, సర్వదేవతా పూజలు, ధ్వజారో హణములు కార్యక్రమాల అనంతరం రాత్రికి పల్లకిసేవా, భజనలు, సత్సంగములు సాంస్కతిక కార్యక్రమాలు, 4న శ్రీ సీతారామ కళ్యాణ మహోరీత్సవం రాత్రికి పల్లకి సేవా, భజనలు, సత్సంగములు, పాంస్కతిక కార్యక్రమాలు తెల్ల వారుజామున రథోత్సవం 5న మహాపూజలు, సాయం త్రం పల్లకి సేవా" శకటోత్సవం" (బండ్లు తిరుగుట) చక్ర తీర్థం, మంగళహారతితో ఉత్సవాలు ముగుస్తాయని తెలి పారు. ప్రతిరోజు రాత్రి అఖండ భజన కార్యక్రమాలు నిర్వ హించబడతాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్న ఫారెస్ట్ అధికారులు


పట్టుబడ్డ ట్రాక్టర్లు.

ధారూర్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 02)ః

అనుమతులు లేకుండా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను శనివారం రాత్రి రాస్నం అటవీ ప్రాంతం లో, దారుర్ రేంజ్ సిబ్బంది గస్తీ తిరుగుచుండగా పట్టుకున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా అటవీ మార్గం గుండా దేవనూరు వాగు నుండి ఇసుకను ధారూర్ కు ట్రాక్టర్లు ఎపి 28ఎక్స్9345,టిఆర్ ద్వారా తరలిస్తుండగా వాటిని ఫారెస్ట్ అధికారులు స్వాదీనం చేసుకున్నారు. అనంతరం సీజ్ చేసి చట్టప్రకారం వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ ఇసుకను తరలిస్తున్న వారు యాలాల మండలం దేవనూరు గ్రామానికి చెందిన పాషా,నరేందర్ గా గుర్తించారు. ఈ సందర్భంగా ఎఫ్ ఆర్ వో రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ... ఎలాంటి అనుమతులు లేకుండా అటవీ ప్రాంతం నుండి ఇసుక తీయటం, తరలించటం చట్టావ్యతిరేకం. ఇట్టి గస్తీ లో వీరబాబు, ఎఫ్‌బిఓ ఒమీర్, అఫ్రీద్ శ్రీదర్ పాల్గొన్నారు.

# వార్డు అభివృద్ధికి కౌన్సిలర్‌గా రమాదేవి మహిపాల్‌గౌడ్ ఎంతగానో కృషి చేశారు

● ఘట్‌కేసర్ మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ కొమ్మగొని రమాదేవి మహిపాల్‌గౌడ్‌ను సన్మానించిన ప్రేమ హస్తం ఫౌండేషన్ వ్యవస్థాపకులు దార్ల విజయ్

ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి, 02):

వార్డు అభివృద్ధికి కౌన్సిలర్‌గా కొమ్మగోని రమాదేవి మహిపాల్‌గౌడ్ ఎంతగానో కృషి చేశారని ప్రేమహస్తం ఫౌండేషన్ వ్యస్థాపకులు దార్ల విజయ్-ఎలిజబెత్ కొనియాడారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ రెండవ వార్డు కౌన్సిలర్‌గా పదవికాలం పూర్తి చేసుకున్న కొమ్మగోని రమాదేవి మహిపాల్‌గౌడ్‌ను ఆ వార్డులోని ప్రేమ హస్తం ఫౌండేషన్ (చర్చి) ఫాస్టర్ దార్ల విజయ్ దంపతులు తాజా మాజీ కౌన్సిలర్ రమాదేవి మహిపాల్‌గౌడ్ దంపతులను శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా దార్ల విజయ్ దంపతులు మాట్లాడుతూ కౌన్సిలర్‌గా రమాదేవి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి, వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచారని అన్నారు. తమ చర్చి సమపంలో పొంగిపొర్లిన డ్రైనేజీ సమస్యను పరిష్కరించారని, మట్టి రోడ్లను బీటీ, సీసీ రోడ్లుగా మార్చారని, ఎన్నుకున్న ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకండా వార్డు అభివృద్ధికి రమాదేవి మహిపాల్‌గౌడ్ అహర్నిలు కృషి చేశారని కొనియాడారు. భవిష్యత్‌లో ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.

# కుష్ఠు వ్యాధిని నిర్మూలిద్దాం...

ముషీరాబాద్/ రవీంద్రబాద్ మేజర్ న్యూస్ :సంచాలకలు, ప్రజా ఆరోగ్యం కుటుంబ సంక్షేమ కార్యాలయములో నిర్వహించిన స్పర్శ లెప్రొసి అవగాహన సదస్సులో డాక్టర్ బి. రవీంద్ర నాయక్ గారు మాట్లాడుతూ తెలంగాణ స్టేట్లో జాతీయ కుష్టు నిర్మూలనా కార్యక్రమములు విరివిగా జరిగినందున 1983 సంవత్సరములో బహుళ ఔషద చికిత్స ప్రారంభమయ్యేనాటికి రాష్ట్రములో వ్యాధిగ్రస్తుల తీవ్రత ప్రతి పదివేలమంది జనబాలలో 106 కాగా అదినేడు 0.44 కు తగ్గి, తెలంగాణ స్టేట్ , కుష్టు వ్యాధి నిర్మూలనలో పురోగతిచెంది కుష్టువ్యాధిని ఎలిమినేట్ (దూరము) చేస్తున్న స్టేట్ గా 2005వ సంవత్సరమునుండి నేటివరకుగుర్తింపు పొందడమే కాక ఆగుర్తింపును అలాగే నిలబెట్టుకుంటునే ఉన్నది. అందుకు కృషి చేసిన సిబ్బందిని కొనియాడరు. డాక్టర్ డి. జాన్ బాబు స్టేట్ లెప్రొసి ఆఫీసర్ మాట్లాడుతూ స్టేట్‌లో కుష్టు వ్యాధి నిర్మూలనా **కార్యక్రమవిధులు:** ముఖ్యముగా కుష్టు వ్యాధిగ్రస్తులను కనుగొని వారికి ఉచిత బహుళ ఔషద చికిత్స అందజేయడము, వ్యాధిగ్రస్తులలో అంగ వైకల్యనిర్మూలన - పునరావాసం కోసం వైద్యపరమైన చెర్యలుచేపట్టడం, అందుబాటులో యున్న మానవ వనరులలో శిక్షణ (ట్రైనింగ్) ద్వారా నైపుణ్యత పెంచుట, సరిఅయిన సమాచారం, ఆరోగ్య విద్యా విజ్ఞానము, పెద్దఎత్తున ప్రచారము ద్వారా అవగాహనా కార్యక్రమాలు చేపట్టడమువలన ఈపురోగతి సాదించమని అన్నారు. రాష్ట్రములో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, ఉప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, ప్రభుత్వ ఆసుపత్రిలలో, ఏరియా ఆసుపత్రిలలో, జిల్లా ఆసుపత్రిలలో, భోధన ఆసుపత్రిలలో (టీచింగ్ హాస్పిటల్స్ లో )వ్యాధిగ్రస్తులకు ఉచిత చికిత్స, సేవలు మరియ కౌన్సిల్లింగ్ ఇవ్వడము జరుగుచున్నది అన్నారు. ఈ కార్యక్రమంలో డా. జి డి నాయుడు సెక్రెటరీ హిందూ కుస్ట్ నివారన్ సంఘ్, డాక్టర్ ప్రదీప్ కుమార్, వనిత పారా మెడికల్ ఆఫీసర్, ఫిజియో థెరపిస్ట్ పార్థసారథి, డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్స్ రాధా కిషన్,జి. వి రమణ, అనిత, రమేష్ నాయక్, సకలా రెడ్డి, లింగ్య నాయక్ , దేవిసింగ్, జ్యోతి బాయి, ధరణి కుమార్, రవీందర్ రెడ్డి, జాఫర్, నరసింహ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు .